జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 30 | హైదరాబాద్, నవంబరు 25 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# డిసెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్‌లో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. దాదాపు వారం రోజుల పాటు సమావేశాలను నిర్వహించాలని సంకల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేంద్రం ఆంక్షలపై చర్చించనున్నారు. అభ్యుదయ పథంలో నడుస్తున్న తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విధిస్తున్న అనవసర ఆంక్షలతో 2022 -23 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణకు సమకూరాల్సిన ఆదాయంలో రూ. 40వేలకోట్లకుపైగా తగ్గుదల నమోదైందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఇలాంటి చర్యలతో తెలంగాణ అభివృద్ధిని ముందుకు సాగకుండా కేంద్రం అడ్డుకట్ట వేస్తుందని ఆరోపించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలకు సవివరంగా తెలిపేందుకు డిసెంబర్ నెలలో వారం రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రి హరీశ్ రావును, శాసన సభ వ్యవహారాల మంత్రి ప్రశాంత్ రెడ్డిని సీఎం కేసీఆర్ ఆదేశించారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతను విఘాతం కలిగించాలని కేంద్రం చూస్తోంది: సబిత



హైదరాబాద్, :తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధికి బీజేపీ ఆటంకం కలిగించే ప్రయత్నం చేస్తోందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఈడీ, ఐటీ, సీబీఐ సంస్థలను చేతిలో పెట్టుకుని టీఆర్ఎస్ నాయకులను ఎలా ఇబ్బంది పెడుతోందో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా బడంగ్ పేటలోని పెద్ద బావిలో మహేశ్వరం నియోజకవర్గ టిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఎనిమిదేళ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజల మద్దతు లభించిందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. తెలంగాణకు శ్రీరామరక్ష లాంటి పాలన అందిస్తున్న కేసీఆర్?ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి..బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరగడం లేదని చెప్పారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిస్తోందని మండిపడ్డారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు విద్యా సంస్థలను కేటాయించిన కేంద్రం..తెలంగాణకు మాత్రం మొండి చేయి చూపించిందన్నారు.

# కేఆర్ఎంబీ భేటీ వాయిదా..

## డిసెంబర్ 3న చివరి సమావేశం





హైదరాబాద్, : కృష్ణానదీ జలాల వాటాల వివాదం చర్చల ద్వారా పరిష్కారం అవుతుందనే నమ్మకం క్రమేణా సన్నగిల్లుతుంది. తెలంగాణ ఈఎన్ సీ మురళీధర్ బోర్డుకు అనేకలేఖలు రాసి ఏపీ చేస్తున్న వాదనలను, నిర్మిస్తున్న ప్రాజెక్టులను తప్పుబట్టిన నేపథ్యంలో కెఆర్ఎంబీ 15 రోజుల ముందు నోటీసులు ఇచ్చి ఆంధ్ర, తెలంగాణ అధికారులతో గురువారం భేటీ అయ్యేందుకు సమయం కేటాయించింది. అయితే భేటీ కోసం తెలంగాణ అధికారులు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆంధ్ర అధికారులు ఇతర పనుల్లో నిమగ్నమై భేటీకిరాలేక పోవడంతో కేఆర్ఎంబీ మరో అవకాశం ఇస్తూ డిసెంబర్ మూడుకు చర్చలను వాయిదా వేసింది. ఐదు పర్యాయాల చర్చల్లో సమస్యలు పరిష్కరించుకోవాలనే అంగీకారం రెండు రాష్ట్రాల ప్రతినిధులతో గతంలో కుదిరిందనీ, అయితే నాలుగు పర్యాయాలు జరిగిన సమావేశాల్లో ఎజెండా పక్కకు పెట్టారనీ, వాటాల్లో వాదనలు వినిపించారని అధికారులు చెప్పారు. 5వ పర్యాయం భేటీ అయితే నికరజలాల అంశం పై స్పష్టత వస్తుందని భావిస్తున్న తరుణంలో ఏపీ అధికారులు రాలేకపోవడం పై విచారం వ్యక్తం అవుతుంది.

ఈసమావేశం ఏజెటండాలో ప్రధాన అంశం జలవిద్యుత్ ఉండటంతో ఏపీ నుంచి జన్కో డైరెక్టర్ సత్యనారాయణ రావల్సి ఉంది. అయితే ఏపీ పాలనాపరమైన పనుల్లో సమయం దొరకక పోవడంతో రాలేక పోతున్నాని ఆయన కేఆర్ఎంబీ కి సమాచారం ఇచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఈ ఎన్ సీ నారాయణ రెడ్డి కూడా సమావేశానికి రాలేక పోతున్నానని సమాచారం ఇవ్వడంతో గుకరువారం తెలంగాణ,ఆంధ్ర అధికారుల మధ్య జరగనున్న భేటీ డిసెంబర్ 3కు వాయిదా పడింది. ప్రధానంగా ఈ భేటీలో నీటిమట్టాలకొలతలు, జలవిద్యుత్ ఉత్పాదన నీటి వనరులు, కృష్ణానజదీ నికర జలాల పంపిణీ పై చర్చించాల్సి ఉంది.ఆయితే ఏపీ అధికారులు రాకపోవడంతో సమావేశం వాయిదా పడినా ఇదే ఏజెండాతో డిసెంబర్ మూడున భేటీ నిర్వహించనున్నట్లు అధికారులు చెప్పారు. అయితే డిసెంబర్ 3న ఇరురాష్ట్రాల ప్రతినిధులు ఎవరూ హాజరు కాలేకపోయినా కెఆర్ఎంబీ నిర్ణయాలు తీసుకుంటుందనీ, నీటివాటాలను ఖరారు చేస్తుందని అధికారులు చెప్పారు. సమావేశాల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని కేఆర్ఎంబీ చేస్తున్న సూచనలకు తెలంగాణ, ఆంధ్ర ఏమేరకు స్పందిస్తాయో లేదా తిరిగి లేఖలతో ఆరోపణలకు దిగుతాయో వేచిచూడాలి.

# నేడు లచిత్ బోర్ఫుకాన్ 400వ జయంతి..

## ముగింపు కార్యక్రమంలో పాల్గొననున్న ప్రధాని మోదీ..







అస్సాం:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు పూర్వపు అహోం రాజ్యానికి చెందిన జనరల్ లచిత్ బోర్ఫుకాన్ 400వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఏడాదిపాటు జరిగే కార్యక్రమాల ముగింపు కార్యక్రమంలో ప్రసంగించనున్నారు. నవంబర్ 25న ఉదయం 11 గంటలకు విజ్ఞాన్ భవన్‌లో జరిగే ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారని పీఎంవో తెలిపింది. లచిత్ బోర్ఫుకాన్ 400వ జయంతి సంవత్సర వేడుకలను ఈ ఏడాది ఫిబ్రవరిలో అస్సాంలోని జోర్హాట్‌లో మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ప్రారంభించారు. లచిత్ బోర్ఫుకాన్ గతంలో అస్సాంలోని అహోం రాజ్యంలో జనరల్. అతను 1671 సరైఘాట్ యుద్ధంలో అతని నాయకత్వానికి గుర్తింపు పొందాడు, ఇందులో అస్సాంను స్వాధీనం చేసుకునేందుకు ఔరంగజేబ్ నేతృత్వంలోని మొఘల్ సైన్యం చేసిన ప్రయత్నం విఫలమైంది.

**బ్రహ్మపుత్ర నది ఒడ్డున మొఘులులు ఓడిపోయారు..**

ఈ విజయానికి గుర్తుగా నవంబర్ 24న అస్సాంలో లచిత్ డే జరుపుకుంటారు. సరైఘాట్ యుద్ధం గౌహతిలోని బ్రహ్మపుత్ర నది ఒడ్డున జరిగింది. 1671లో జరిగిన సరైఘాట్ యుద్ధంలో లచిత్ బోర్ఫుఖాన్ అస్సామీ సైనికులకు స్ఫూర్తినిచ్చాడని.. దీని ఫలితంగా మొఘల్‌లు ఘోరమైన, అవమానకరమైన ఓటమిని చవిచూశారని పేర్కొంది. లచిత్ బోర్ఫుఖాన్, అతని సైన్యం చేసిన ఈ యుద్ధం మన దేశ చరిత్రలో ప్రతిఘటన అత్యంత స్ఫూర్తిదాయకమైన సైనిక విజయాలలో ఒకటి.

## సీబీఐని ఒక్కరోజు నాకు అప్పగిస్తే.. బీజేపీలో సగం మంది జైలుకే : కేజ్రీవాల్




ఢిల్లీ:ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈడీ, సీబీఐలను తనకు ఒక్కరోజు అప్పగిస్తే... బీజేపీలో సగం మంది జైలులో ఉంటారన్నారు. ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ ఈ కామెంట్స్ చేశారు. తమ నియంత్రణలో ఉన్న వివిధ కేంద్ర ఏజెన్సీల ద్వారా దాదాపు 200 కేసులు నమోదు చేసినప్పటికీ.. ఏ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడిపైనా ఒక్క అవినీతి ఆరోపణను కూడా బీజేపీ రుజువు చేయలేకపోయిందన్నారు. ఆప్ నేతలపై దాదాపు 200కు పైగా కేసులు పెట్టారు. ఇందులో 150కిపైగా కేసుల్లో ఆప్ నేతలు క్లియర్ అయ్యారని, మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇలాంటి చెత్త కేసులను నమోదు చేసినందుకు ఏజెన్సీలు రోజూ కోర్టులను ఆశ్రయిస్తున్నాయన్నారు. ఇక ఢిల్లీలో గత ఏడేళ్లలో ఎన్నో పనులు చేశామని, ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చామని కేజ్రీవాల్ తెలిపారు. ప్రజలు మా నుండి ఏమి ఆశించారో వాటిని అందించామన్నారు. ప్రజలు మళ్లీ తమ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని కేజ్రీవాల్ తెలిపారు. ఎంసీడీ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఢిల్లీలో కాలుష్యం అనేది ఒక జాతీయ సమస్య అని అన్నారు. బీహార్‌లో, ఉత్తరప్రదేశ్‌లో ఇతర ప్రాంతాలల్లో కూడా కాలుష్యం ఉందని, కానీ దీనిపై కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విమర్శించారు. పొల్యూషన్‌పై రాజకీయాలు చేసి వేలెత్తి చూపించడం మాత్రమే చేస్తే ఏమీ రాదన్నారు. కాగా, డిసెంబర్‌లో ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి.



## శిల్పా లేఔట్ ఫ్లైఓవర్ ను ప్రారంభించనున్న కేటీఆర్

హైదరాబాద్ :గ్రేటర్ హైదరాబాద్ సిటీలో స్ట్రాటజిక్ రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా నిర్మించిన శిల్పా లేఔట్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని మున్సిపల్ మంత్రి కేటీఆర్ రేపు ప్రారంభించనున్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు సిటీలో 16 ఫ్లైఓవర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. రేపు 17వ ఫ్లై ఓవర్ శిల్ప లే ఔట్ ఫ్లై ఓవర్ ను స్టార్ట్ చేయనున్నారు. ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి మీదుగా పఠాన్ చెరు, కోకాపేట్, నార్సింగ్ నుంచి ఎయిర్ పోర్ట్ కు వెళ్లేందుకు ఈజీ అవుతుందని అధికారులు చెప్తున్నారు.



మాస్టర్ కీ TV

అసెంబ్లీ నియోజకవర్గాల

తెలంగాణ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | N.KOTESHWARA RAO | 9440053858 | MALKAJGIRI ASSEMBLY CONSTITUENCY |
| 2 | G.KENNY BOB | 9490804553 | GOSHAMAHAL ASSEMBLY CONSTITUENCY |
| 3 | B PRABHAKAR | 9347970131 | CHEVELLA ASSEMBLY CONSTITUENCY |
| 4 | AREPALLY RAJENDER | 9440918371 | MANUKONDA ASSEMBLY CONSTITUENCY |
| 5 | N.SATYANARAYANA | 9440956600 | MEDCHAL ASSEMBLY CONSTITUENCY |
| 6 | M.PADMA SARMA | 9440000229 | UPPAL ASSEMBLY CONSTITUENCY |
| 7 | PROF.R.SHYAM SUNDER | 9949979835 | NALAGONDA ASSEMBLY CONSTITUENCY |
| 8 | G.RAMESH | 8332974330 | KOTHAGUDAM ASSEMBLY CONSTITUENCY |
| 9 | KUSUMA BHOGARAJU | 9347350692 | SERLINGAMPALLI ASSEMBLY CONSTITUENCY |
| 10 | G.KENNY BOB | 9490804553 | KARAWAAN ASSEMBLY CONSTITUENCY |

## రాయితీపై ఆయిల్ ఫాం మొక్కలు



తల్లాడ, నవంబర్ 24 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లిలో సత్తుపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు యు. నరసింహారావు అధ్యక్షతన మండలంలో ఆయిల్ ఫామ్ పంట విస్తీర్ణం పెంపుదల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని అనసూయ,కెవికె వైరా శాస్త్రవేత్త డాక్టర్ జే హేమంత్ కుమార్ హాజరయ్యా మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ మొక్కలను, డ్రిప్ ను రాయతీపై అందజేస్తున్నారన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగు చేయదలచిన రైతులకు మొక్కకు 173 రూపాయలు ప్రభుత్వం చెల్లించగా రైతు వాటా కింద 20 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అలానే ఎకరానికి 57 మొక్కలు వేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఆసక్తి గల రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి వినతులు అందజేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, ఏఈవోలు పాల్గొన్నారు.

## ఎన్ సి డి మందుల కిట్ల పంపిణీ



మధిర నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధ) మండల పరిధిలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్సీ వైద్యాధికారి శశిధర్ ఆధ్వర్యంలో మడుపల్లి, మధిర ఒకటి మరియు రెండు సబ్ సెంటర్ పరిధిలో గురువారం ఎన్ సి డి(నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) మందుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సిడి అంటే అంటు వ్యాధులు కానివి అని తెలిపారు. షుగర్, బిపి మందులను వాడుతున్న వారికి అన్ని గ్రామాల ఆశా కార్యకర్తల ద్వారా నెలకి సరిపోను మందులు ఈ కిట్ బ్యాగ్ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మందుల ద్వారా ఉన్నతమైన జీవనానికి, ఆరోగ్యకరమైన అలవాట్లు గురించి, అధిక రక్తపోటు, చక్కెర వ్యాధిని అదుపులో ఉంచుకోకపోతే కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. ఈ మందులు చదువురాని వారు కూడా సులువైన పద్ధతిలో గ్రహించుటకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి రంగుల కవర్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వి సుబ్బలక్ష్మి వైద్య సిబ్బంది గోవింద్, పద్మావతి, లంకా కొండయ్య, సుబ్బలక్ష్మి, కౌసల్య, విజయ కుమారి, విజయలక్ష్మి, లక్ష్మి, లీల, సునీల, నాగేశ్వరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చెర్ల మురళికి సన్మానం: డిటిఓ శ్యాం నాయక్



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 24 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చెర్ల మురళీధర్ ను గురువారం ఆయన నివాసంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టిఎస్టి ఓ ఆదిలాబాద్ డిటిఓ, శ్యామ్ నాయక్ చెర్ల మురళిని, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు అభినందనలు తెలిపి, సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు బొడ్డ రాజేష్, ప్రధాన కార్యదర్శి నెల్లి రవి, కార్యదర్శి నెల్లి నరేష్, శ్యామ్ నాయక్ అభిమానులు షఫీ, వంశీ, మల్లికార్జున్, వడ్లూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారుల కొవ్వొత్తుల ర్యాలీ



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 23 (ప్రజాపాలన, ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో హత్యకు గురైన రేంజ్ అధికారి శ్రీనివాస్ రావు మృతికి సంతాపంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద గురువారం సాయంత్రం డీఎఫ్ఓ దినేష్ కుమార్ నేతృత్వంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ అధికారి మృతి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు పరండే సాయి, మహేష్, డిప్యూటీ రేంజ్ అధికారి ప్రవీణ్ కుమార్, అరోజా రాణి, సెక్షన్ అధికారులు మహేందర్, భగవంత్ రావు,వెంకటేష్, విజయ్, ప్రకాష్, స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

# విప్ రేగా కాంతారావు సుడిగాలి పర్యటన

## రేగా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో యువత భారీ చేరికలు









బూర్గంపాడు (ప్రజా పాలన.):బూర్గంపాడు మండలం భద్రాచలం క్రాస్ రోడ్డు నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీతో ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు కు స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్ నందు పలు ఏరియాలకు చెందిన వారు సుమారు 100 మంది యువకులు మరియు కండక్టర్ కాలనీ ఏరియాలో సుమారు 30 మంది యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు %డ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక, పార్టీలో చేరిన వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన రేగా కాంతారావు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు మాట్లాడుతూ ,యువత రాజకీయాల్లోకి రావాలని , సమాజం పట్ల సేవాభావం కలిగి ఉండాలని, యువకులు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేపట్టి బంగారు తెలంగాణ దిశగా ముందుకు దూసుకు వెళ్తున్నారన్నారు.అభివృద్ధి పరంగా చూస్తే దేశంలోనే తెలంగాణ రాష్ట్ర మొదటి స్థానంలో ఉన్న దాని కోసం సీఎం కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి అందించుటకు నా సర్వశక్తులా పనిచేస్తున్నానని ఆయన అన్నారు.నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేయడానికి ఎప్పుడు ముందే ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలుకు ఆకర్షితుల ఇతర పార్టీల నుంచి నేతలు పార్టీ వైపు పరుగులు పెడుతున్నారని ఆయన అన్నారు.ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని మోసపూరిత నాయకులు వినే పరిస్థితిలో ప్రజలు లేరని వివరించారు, కలిసికట్టుగా పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసి గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని భవిష్యత్తులో అన్నారు.సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు, పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నారని, కెసిఆర్ కిట్టు పేరుతో అమ్మాయి పుడితే 13వేల రూపాయలు, అబ్బాయి పుడితే 12,000 వీటితోపాటు 15 రకాల వస్తువులతో కెసిఆర్ కిట్టును అందిస్తున్నారన్నారని ఆసరా పెన్షన్, రైతుల కోసం రైతుబంధు 24 గంటల ఉచిత విద్యుత్ పేదల కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను అర్హులైన ప్రజలకు అందిస్తున్నార న్నారు వీటితో పాటు అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని వారు తెలియజేశారు. ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్నదే ఏం కేసీఆర్ లక్ష్యమని అన్నారు, సీఎం కేసీఆర్ గారి నేతృత్వంలో ప్రభుత్వం ప్రధానంగా విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సాధించిందని చెప్పారు, ప్రజలకు నాణ్యతతో కూడిన ఆధునిక వైద్య సేవలను ఉచితంగా అందించాలనే సంకల్పంతో దవఖానాల అభివృద్ధికి నిధులు కేటాయింపులో పెద్దపీట వేస్తుందని అన్నారు.పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల ప్రణాళికలు, రూపొందిస్తున్నామన్నారు. మౌలిక వసతుల కార్యచరణ పై శ్రద్ధ వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటున్నట్లు ఆయన అన్నారు, అదేవిధంగా మిగిలిపోయినటువంటి పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలను త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల యువజన సంఘం విభాగం అధ్యక్షుడు గోనెల నాని, పిఏసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జనగం జగదీష్, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, బాలాజీ ,సాయిబాబా, పూర్ణ చైతన్య ,ఏసోబు, బాలు శ్రీహరి ,మణికంఠ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులు, యువజన విభాగం నాయకులు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

# గులాబీ నేతల్లో దర్యాప్తు టెన్షన్..!

హైదరాబాద్, నవంబర్ 24, :కేంద్ర దర్యాప్తు సంస్థల దూకుడుతో తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకించి హైదరాబాద్‌లో అధికార పార్టీ నాయకులలో వణుకు మొదలైంది. ఓ వైపు కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు, మరోవైపు ఆదాయ పన్ను శాఖల దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇప్పటికే చికోటి ప్రవీణ్ క్యాసినో, గ్రానైట్ కేసుల విచారణ జరుగుతుండగా తాజాగా ఐటీ అధికారులు కూడా తనిఖీలు చేయడంతో నాయకులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు.ఆదాయ పన్ను శాఖ అధికారులు ఏకంగా రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డికి చెందిన విద్యా, వైద్య సంస్థలు, సోదరులు, బంధువుల ఇండ్లపై కూడా ఏక కాలంలో సుమారు 50కి పైగా బృందాలు దాడి చేయడం, తాళం వేసి ఉన్న లాకర్లను సైతం తీయించి తనిఖీలు చేపడుతుండడంతో ఇతర నాయకులలో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. మంత్రి స్థాయి నాయకులనే వదలనప్పుడు తమను ఎలా వదులుతారని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలతో పాటు ఇతర చోటా, మోటా నాయకులు మదన పడుతున్నారు.చికోటి ప్రవీణ్ క్యాసినో గేమ్‌లో అంటాకాగి అతనితో పరిచయం పెంచుకున్న నాయకులకు తాజాగా నెలకొన్న పరిస్థితులు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. తీగ లాగితే డొంక కదలిందన్నచందగా క్యాసినో వ్యవహారంలో రోజుకో పేరు బయటకు వస్తోంది. ఈడీ అధికారులు ఏ ఒక్కరిని వదలకుండా నోటీసులు జారీ చేయడం, విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తుండడంతో ఎప్పుడు ఎవరికి నోటీసులు వస్తాయోనని నాయకులు, వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. సుమారు నెల రోజుల క్రితం మంత్రి గంగుల కమలాకర్‌కు చెందిన గ్రానైట్ వ్యాపార సంస్థలపై మొదలైన దాడులు ఇంకా కొనసాగుతుండడం, ఈడీ, ఐటీ అధికారులు మరింత దూకుడు పెంచిన నేపథ్యంలో ముఖ్యంగా అధికార టీఆర్ఎస్ పార్టీ నేతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సీ మల్లారెడ్డికి చెందిన వ్యాపార సంస్థలు, సోదరులు, ఇతర బంధువుల ఇండ్ల పై కేంద్ర ఆదాయ పన్ను శాఖ అధికారులు ఏక కాలంలో దాడులు చేపట్టడం నగర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీనికితోడు అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గం ఇంచార్జ్ లు, కార్పొరేటర్లు తదితర నాయకులతో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, హోంశాఖ మంత్రి మహమూద్ అలీ సమావేశం కావడం కూడా ఇంకా ఏదో జరునుందనే సంకేతాలు వెళ్లాయి. ఈ నేపథ్యంలో దాడులకు భయపడటమని మంత్రులు మాట్లాడడం వంటివి ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు . అయితే నగరానికి చెందిన మరికొంత మంది ఎమ్మెల్యేలు, ఇతర నాయకులకు త్వరలో ఈడీ నోటీసులు అందే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. చలికాలంలోనూ రాష్ట్రంలో ఇటీవల కాలంలో జరుగుతున్న పరిణామాలు అందరిలో వేడిని పుట్టిస్తున్నాయి. చికోటి ప్రవీణ్ క్యాసినో వ్యవహారం, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులు, మొయినాబాద్ ఫాం హౌజ్‌లో ఎమ్మెల్యేల కొనుగోలు యత్నం ఆరోపణలు వంటివి నడుస్తుండగానే మంత్రి గంగుల కమలాకర్ కు చెందిన గ్రానైట్ సంస్థలపై దాడులు, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు సోదరులు, పీఏలను ఈడీ అధికారులు ప్రశ్నించడం, తాజాగా మరో మంత్రి మల్లారెడ్డికి చెందిన ఆస్తులపై ఆదాయ పన్ను శాఖ అధికారుల దాడులపై చర్చలు గ్రేటర్ హైదరాబాద్‌లో హాట్ హాట్ టాపిక్‌గా మారాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందనేది నగర వ్యాప్తంగా ఆసక్తిగా మారింది. దర్యాప్తు సంస్థల అధికారులు ఇంకా ఎవరెవరిటి నోటీసులు ఇవ్వనున్నారు ? అనేది కూడా ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. మొత్తానికి గత కొన్ని రోజులుగా చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, దాడులతో నాయకులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.

# రంగంలోకి డీకే అరుణ... కాంగ్రెస్ నుంచి వలసలు

హైదరాబాద్, నవంబర్ 24, :రాష్ట్రంలో ఎన్నికలకు ఏడాది సమయం మాత్రమే ఉండటంతో బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్‌ను వేగవంతం చేసింది. ఇప్పటికే ఇతర పార్టీలకు చెందిన నేతలను చేర్చుకుని క్రమంగా బలోపేతమవుతున్న కమలం పార్టీ రాబోయే ఎన్నికల నాటికి అన్ని స్థానాల్లో బలమైన అభ్యర్థులను బరిలోకి దించడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుంది. ఆ పార్టీలోని అసంతృప్తిగా ఉన్న నేతలతో పాటు రేవంత్ రెడ్డి వ్యతిరేక వర్గానికి చెందిన నాయకులకు కాషాయదళంలోకి చేర్చుకోవాలని ప్లాన్ చేస్తోంది. హస్తం పార్టీ నేతల చేరికలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కీలకంగా వ్యవహరిస్తోంది.కాంగ్రెస్ కు చెందిన మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి ఇప్పటికే ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈనెల 25వ తేదీన ఢిల్లీ వేదికగా ఆయన కాషాయతీర్థం పుచ్చుకోనున్నారు. ఈయనను బీజేపీలోకి తీసుకురావడంలో డీకే అరుణ కీలకంగా వ్యవహరించింది. గతంలో కాంగ్రెస్ లో పనిచేసిన ఆమెకు అక్కడి నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలను బీజేపీలోకి చేర్చుకోవడం సులువుగా మారనుంది. ప్రధానంగా రేవంత్ రెడ్డి వ్యతిరేక వర్గంతో పాటు కాంగ్రెస్ లో బలమైన నేతలను కాషాయదళంలోకి లాక్కొని బీజేపీని బలోపేతం చేయాలని నిర్ణయించుకుంది. మర్రి శశిధర్ రెడ్డి రాక అనంతరం కాంగ్రెస్‌కు చెందిన మరో కీలక నేతను కూడా డీకే అరుణ బీజేపీలోకి తీసుకురానున్నట్లు సమాచారం.తెలంగాణ పీసీసీగా రేవంత్ రెడ్డి నియామకమయ్యాక ఎన్నో ఏళ్లుగా ఆ పార్టీలో ఉన్న పలువురు కీలక నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. వారిని బీజేపీలోకి తీసుకొస్తే పార్టీ బలోపేతంతో పాటు కాంగ్రెస్ ఖాళీ అయితే తమకు ఎదురుండదని భావిస్తున్నారు. కాంగ్రెస్ నేతలను బీజేపీలోకి చేర్చుకోవడంపై దృష్టిపెట్టిన డీకే అరుణ తనదైన మార్క్ ను చూపాలని నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. జాయినింగ్స్ స్పీడప్ చేసి ఉమ్మడి మహబూబ్ నగర్ పై తనదైన ముద్ర వేయాలనుకుంటున్నారు. రేవంత్ అంటే గిట్టని వారితో పాటు ఆయనకు సన్నిహితంగా ఉన్నవారిని చేర్చుకోవడంపై కూడా దృష్టిసారిస్తున్నారు. చేరికలను వేగవంతం చేయాలని నిర్ణయించుకున్న బీజేపీ చేరే వారికి సంబంధించిన విషయాలను మూడో కంటికి కూడా తెలియనివ్వకూడదని ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. డీకే అరుణ కూడా కాంగ్రెస్ నేతలను చేర్చుకునేందుకు ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. సంఘం బ్యాక్ గ్రౌండ్ ఉన్న



పలువురిని తమ టీంలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. వారైతే ఇతరులకు లీక్ కాకుండా ఉండటంతో పాటు నిబద్ధతతో పనిచేస్తారనే ఉద్దేశ్యంతో ఆమె కొంతమంది సభ్యులను చేర్చుకున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా సోషల్ మీడియా టీం కూడా ఏర్పరుచుకున్నట్లు వినికిడి.

## రైతుల సమస్యపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



బోనకల్, నవంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి:– రైతు ప్రజా సమస్యలపై మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోగురువారం పెద్దఎత్తున రైతు నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, ఆధ్వర్యంలో చేపట్టిన రైతు నిరసన యాత్రలో నాయకులు కార్యకర్తలు భారీ జన సమీకరణతో మండల తాహసిల్దార్ కార్యాలయం చేరుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ రావూరి రాధికకు రైతులు పడుతున్న పలు సమస్యలతో కూడిన వినతపత్రాన్ని అందజేశారు. అనంతరం పైడిపల్లి కిశోర్ కుమార్ మాట్లాడుతూ రైతు సమస్యలు పరిష్కరించడంలో తెరాస ప్రభుత్వం విఫలమైందని,కేవలం రైతుబంధుతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. ఇంతవరకు రైతు రుణమాఫీ లేదని, ఇన్పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం ఇవ్వడం లేదని విమర్శించారు. అనంతరం కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో పేదలకు అసైన్డ్ భూములు పంపిణీ చేసిందని, బలహీనవర్గాలకు భూ యజమాని హక్కులు కల్పించిందని గుర్తు చేశారు. ధరణి పోర్టల్ లోప భూయిష్టంగా తీసుకువచ్చారనీ, దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ధరణి పోర్టల్ వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు తీరని ఎడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గూగులోతు రమేష్,మధిర నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు నల్లమోతు సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్ కుమార్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు,మండల ఎస్టీ సెల్ నాయకులు బానోతు శ్రీనివాసరావు,బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మరిదు శ్రీను, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా భద్రు నాయక్, సేవదల్ మండల అధ్యక్షుడు చింతేటి సురేష్, యువజన కాంగ్రెస్ నాయకులు హేమూన్, పున్నారావు, జనప్రియ కుమార్,అవినాష్, శ్రీపాటి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సాధన సంపన్న వైద్య శిబిరం అవగాహన సదస్సు



(ప్రజా పాలన ప్రతినిధి నాంపల్లి )నవంబర్ 24 గురువారం రోజు జరిగిన తాజ్ డెక్కన్ హోటల్లో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ%ఎ% కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రవి శంకర్ పసుపులేటి మాట్లాడుతూ ఈ రోజులలో పెళ్లి అయిన 40 సంవత్సరాల వయసు వచ్చిన వారికి సంతానం లేకపోవడం ఈరోజు నన్ను పక్షవాతము గుండె మెదడులో రక్తము గడ్డలు కట్టడం అనేక అనేక రకాల లివర్ వ్యాధులకు ఆయుర్వేదంలో అనేక రోగాలకు సమస్యలకు పరిష్కార మార్గాలు ఉన్నాయని డాక్టర్ రవి శంకర్ తెలిపారు భారత దేశము ప్రపంచ దేశాలలో ప్రపంచ దేశాలలో మొదటి స్థానంలో ఉందని ఆయన తెలిపారు ఆయుర్వేదము దీర్ఘకాలకు రోగాలకు పూర్తిగా తగ్గే విధంగా ఆయన తెలిపారు మందులు ఉన్నాయని అలోపతిలో తాత్కాలిక పరిష్కార లు ఉన్నాయని ఆయన తెలిపారు. దేశంలోని ఎక్కడలేని విధంగా హైదరాబాదులోని ఆయుర్వేద డాక్టర్లు ఆయుర్వేద హాస్పిటల్స్ హ్యాబిట్స్ విదేశాలలో రష్యా అమెరికా లాంటి దేశాలలో మా హాస్పిటల్ లో ఉన్నాయని తక్కువ ఖర్చుతో దీర్ఘకాలపు రోగులను కూడా పూర్తిగా నయం చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐశ్వర్య నాగపూర్. డాక్టర్ మంజుల డాక్టర్ జివి చనుప్రియ టవర్ ఫ్యామిలీస్ తదితర పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి సాంఘీక సంక్షేమ ( బాలికల ) రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో జరుగుతున్న ఈ సంవత్సరం జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్ , జోన్–1 ను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్యఅతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ టి, సత్యనారాయణ , బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ శ్వేత , వైస్ చైర్మన్ సుదర్శన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బెల్లంపల్లి మండల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడక గదుల ఇండ్లను అర్హులైన వారికి సిద్ధం చేయాలి: గృహ నిర్మాణ శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 24 (ప్రజాపాలన, ప్రతినిధి) : పేదవారికి గూడు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడకల గదుల ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు జనవరి 15, 2023 నాటికి పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, హౌసింగ్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మ, ఉన్నతాధికాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ 18, వేల 328 కోట్ల వ్యయంతో 2,91 లక్షల రెండు పడకల గదుల ఇండ్లు నిర్మించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జి హెచ్ ఎం సి, పరిది మినహాయించి రాష్ట్రవ్యాప్తంగా 62 వేల రెండు పడకల గదుల ఇల్లు పూర్తయ్యాయని, 40 వేల ఇండ్ల నిర్మాణం తుది దశలో ఉన్నాయని తెలిపారు. ఇండ్లకు త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్, వంటి మౌలిక వసతుల కల్పనకు 205 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, పనులు చేపట్టి పూర్తిచేయాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తుది దశ నిర్మాణంలో ఉన్న 40 వేల ఇండ్లు పూర్తి జరిగేలా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని తెలిపారు. సోమేశ్ కుమార్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక తుది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణం మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై జిల్లాకు ప్రత్యేక కార్యచరణ రూపొందించుకుని అమలు చేయాలని, జిల్లాలో పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇండ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్యాయం వేసుకొని పంపిణీ సిద్ధం చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో రెండు పడగల గదుల ఇండ్ల పథకంలో572 ఇండ్లు మంజూరయ్యాయని, లబ్ధిదారుల ఎంపికకు ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇండ్లకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని, అన్నారు. నిర్ణీత సమయానికి త్రాగునీరు,డ్రైనేజీ,విద్యుత్ రోడ్లు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్పాయ్, సురేందర్, మణెమ్మ, కాగజ్నగర్ ఆర్డిఓ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో ఒక కోటి 45 లక్షలతో, వివిధ వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గురువారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో పట్టణంలోని 12వ వార్డు కాల్ టెక్స్ ఏరియాలో, మరియు మూడో వార్డు, 17వ వార్డు, రవీందర్ నగర్ లో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, త్వరితగతిన రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ టి, సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత వార్డు కౌన్సిలర్లు నెల్లి శ్రీలత రమేష్, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, గెళ్ళి రాజలింగు, దామెర శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు, తెరాస నాయకులు నెల్లి రమేష్, పోలు శ్రీనివాస్, శ్రీధర్, పలువురు తెరాస నాయకులు, కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సందీప్, టి ఓ అశ్విత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## స్వచ్ఛందంగా రక్తదానం చేసిన విద్యార్థి నాయకుడు సల్మాన్ పాషా



మంచిర్యాల టౌన్, నవంబర్ 24, ప్రజాపాలన: స్వచ్ఛందంగా రక్తదానం చేసిన విద్యార్థి నాయకుడు సల్మాన్ పాషా గురువారం రోజు వారి అన్నయ్య కుమారుడు రిహాన్ పుట్టినరోజు సందర్భంగా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మంచిర్యాల లోని ఐ ఆర్ సి ఎస్ లో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు రక్తదానం విషయంలో ముందుండి ఆపత్కాలంలో రక్తం లేక చావు బారిన పడుతున్న వారిని కాపాడెందుకు ప్రతి 3,4 నెలల కు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ జుమ్మిడి గోపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నుండి వేమనపల్లికి బస్సులు నడిపించండి: రేగుంట చంద్రశేఖర్ విజ్ఞప్తి



బెల్లంపల్లి నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి: నియోజకవర్గ మైన బెల్లంపల్లి నుండి మండల కేంద్రమైన వేమనపల్లికి ఆర్టీసీ బస్సులు నడిపించాలని సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ రేగుంట చంద్రశేఖర్, మంచిర్యాల డిపో మేనేజర్ కు గురువారం విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన బెల్లంపల్లి పట్టణం నుండి వేమనపల్లి కి పోవడానికి, రావడానికి బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అనారోగ్యాలకు గురైన ప్రజలు, ఆస్పత్రులకు వెళ్లాలన్న, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని, మంచిర్యాల డిఎం వెంటనే వేమనపల్లి మండలానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, మండల కార్యదర్శి అందే పురుషోత్తం, దేవర బోయిన చిన్న శంకర్, అందే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యాయులు షేక్ యాకుబ్ పాషా



బోనకల్, నవంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి: రెసిడెన్షియల్ పద్ధతిలో ప్రతిష్టాత్మకంగా నడపబడుతున్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారు బోధ నేతర పని భారంతో మానసిక ఆందోళనకు గురవుతున్నారని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పును వర్తింపజేయడం లేదని, వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, గురువారం స్థానిక కేజీబీవీ బోనకల్ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ ఉపాధ్యాయుల ఫెడరేషన్ టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యాయులు షేక్ యాకుబ్ పాషా పాల్గొని మాట్లాడుతూ కేజీబీవీ సమస్యలు పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 26న తలపెట్ట నున్న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు ఎస్ ఎస్ రామరాజు, బి ఎస్ సత్యజిత్, శ్రీహరి, శంకర్రావు, నాగరాజు పాల్గొన్నారు.

## జాతర హుండీ ఆదాయం 9.5 లక్షలు



వికారాబాద్ బ్యూరో 24 నవంబర్ ప్రజాపాలన : కార్తీక మాసం పెద్ద జాతర ఉండి ఆదాయం 9 లక్షల 5 వేల 874 రూపాయలు వచ్చిందని ఆలయ ధర్మకర్త ఎన్ పద్మనాభం ఈవో టి నరేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారి హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ఔట్ పోస్ట్ పోలీసులు, భక్తుల సమక్షంలో హుండి లెక్కించగా రూ. 9,05,874 లు మాత్రమే ఆదాయం వచ్చిందని ఆలయ ధర్మకర్త ఎన్. పద్మనాభం , ఈఓ టి. నరేందర్ తెలిపారు. గత సంవత్సరం జాతర హుండి కంటే ఈ సంవత్సరం దాదాపు రూ. 2,70,000 లు ఎక్కువగా వచ్చిందని తెలిపారు.

## రక్త దానం చేసిన విద్యార్థి నాయకుడు




మంచిర్యాల, నవంబర్ 24, ప్రజాపాలన.సందర్భం ఏదైతేనేమి ఆపదలో ఉన్న వ్యక్తి ప్రానదానం చేయాలని బావించిన విద్యార్థి నాయకుడు సల్మాన్ పాషా తన అన్నయ్య కుమారుడు రిహాన్ పుట్టినరోజు సందర్భం చేసుకుని జిల్లా కేంద్రంలో ని ఐఆర్సీఎస్ లో స్వచ్ఛందంగా రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రక్త దానం వలన తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కు తన వంతు సహాయం అందించినట్లు అవుతుందని తెలిపారు. నేటి యువత స్వేచ్ఛందంగా రక్త దానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జెఏసి నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, జుమ్మిడి గోపాల్ లు పాల్గొన్నారు.




మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944

Our Voice
అంబేడ్కర్ TV
(మాస్టర్ కీ టీవీ)
(A UNIT OF JAI B BHOOMI NEWS CHANNEL LTD)
CIN NO: U7999TG2018PLC128263
GSTN:36AAECJ3935G1ZK, PAN : AAECJ3935G
Our Right
https://youtube.com/c/MasterkeyTvNews
ambedkartvchannel2018@gmail.com

డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆశయ మిషన్ లో భాగస్వామ్యులు అవ్వండి

మహాత్మా జ్యోతిరావు పూలే , డా. బి. ఆర్. అంబేడ్కర్ ఆలోచనా విధానమైనటువంటి పే బ్యాక్ టూ సొసైటీ, అను ఆశయంతో 2001 లో స్నేహ క్లబ్ గా ప్రారంభమై 15 సంస్థలను ఒకదాని తరువాత ఒకటి బ్యాంకింగ్, ప్రింట్ ు ఎలక్ట్రానిక్ మీడియా మొదలగు సంస్థలను స్నేహ గ్రూప్ గా నిర్మించి ఇప్పుడు బహుజనుల కొరకు మాస్టర్ కీ TV ఛానెల్(అంబెద్కర్ టీవీ ) ను స్నేహ గ్రూప్ లో భాగంగా నిర్మించ తలపెట్టాము. గత 21 సంవత్సరాలనుండి నమ్మకానికి మారుపేరుగా నిలిచి బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నది స్నేహ గ్రూప్.

"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు,
బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు" - డా. బి. ఆర్. అంబేడ్కర్

భారత దేశంలో ఈ మాస్టర్ కీ టీవీ ఛానల్ (అంబేడ్కర్ టీవీ) ప్రత్యేక ఛానల్ ఎందుకంటే ?
1) బహుజనుల ఉద్యోగుల, సామజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్న సమస్యల మీద ఫోకస్ చేయటానికి.
2) TV స్క్రీన్ మీద బుద్ధుడు, పూలే, అంబేడ్కర్ ఫొటోలతో 24/7 కనిపిస్తూ, స్ఫూర్తిని నింపటానికి.
3) మండలాలు/నియోజకవర్గము వారీగా బహుజన నాయకులకు అంబేడ్కర్ టీవీ ఛానల్ యాజమాన్యులుగా చేయటానికి.
4) 100% బహుజనవాదముతో నడుస్తున్న ఛానల్.
5) ఈ దేశాభివృద్ధి కోరుకొనే ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ మరియు అభ్యుదయవాదుల వార్తలను ప్రసారం చేస్తున్న నెంబర్ -1 ఛానెల్.
6) ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పూలే , అంబేడ్కర్ల స్వేచ్ఛా వార్త విప్లవం.
7) 2025-26 తర్వాత మరాఠి, హిందీ, ఇంగ్లీష్ మరియు ఇతర బాషలలో అంబేడ్కర్ టీవీ ఛానెల్ ను తీసుకు రావడానికి.
8) డా. బి. ఆర్. అంబేడ్కర్ గారు కోరుకున్న మాస్టర్ కీ ని సాధించి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం పనిచేస్తున్న పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లాంటి సంస్థల యొక్క వార్తలకు ప్రాధాన్యం కల్పించటానికి.

మన మాస్టర్ కీ టీవీ కేబుల్ ఛానల్ ని , శాటిలైట్ టీవీ లైసెన్స్ పొందేందుకు ప్రణాళిక రచిస్తూ, వాటికి ప్రభుత్వం నిర్దేశించిన షరతులను నెరవేర్చడం కోసం బహుజనులందరిని TV ఛానల్ లో బాగస్వామ్యులుగా చేయటానికి నిర్ణయించడం జరిగింది. ప్రతి ఒక్క వాటా/సభ్యత్వం ఒక్కింటికి రు. 1000 చొప్పున కనీసము 10కి (10,000 రూపాయలు)తక్కువ కాకుండా, ఎన్ని వాటాలు/ సభ్యత్వాలు కావాలంటే అన్ని వాటాలు/ సభ్యత్వాలు ఇవ్వటానికి నిర్ణయించడం జరిగింది. మీకిచ్చిన వాటాలను అమ్మదలుచుకుంటే 2025 -26 సం. తరువాత, మార్కెట్ రేటు ప్రకారం అమ్మి నగదు చేసుకొనవచ్చును.
ఈ మిషన్ను విజయవంతం చేయడానికి మీ ఉద్యోగ సంఘాలను, ఉద్యోగులను, సామాజిక మరియు రాజకీయ వేత్తలను, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులను ఆహ్వానిస్తున్నాం. డి మాట్ అకౌంట్ ఓపెన్ చేసే బాధ్యతను కంపెనీ తీసుకుంటుంది.

మన సంస్థలను మనమే నిర్మించుకోవాలనిడా. బి. ఆర్. అంబేడ్కర్ మాటలను నిజం చేసే క్రమంలోప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మనవి.

Dr.K. శివ భాగ్య రావు,IRS-vrs Chairman | డా. గూడూరు సీతా మహాలక్ష్మి AP State Incharge (PARS) | డా. జె.బి.రాజు, IIS-vrs Managing Director

-:బ్రాంచ్ ఆఫీస్‌లు:-
హైదరాబాద్ : CH.విజయ్ - 7660027682
వైజాగ్ : అల్లాడి పున్నారావు- 9581616209
విజయవాడ-1 : నమ్మి అప్పారావు -9440137451
విజయవాడ-2: అంబెద్కర్-9652364840
పొన్నూరు : P. ప్రకాశం - 8639287100
బాపట్ల : K. వరప్రసాద్ - 9440320562
కర్లపాలెం : K.రాజేశ్వర రావు -7732078794
చెరుకుపల్లి : Ch.డేవిడ్ - 8374268989

CORPORATE OFFICE: 6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
E-mail : ambedkartvchannel2018@gmail.com | website :www.ambedkartv.org | Tel : 040-23233989,7660027681
https://youtube.com/c/Masterkeytvchannel

ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 25, నవంబరు 2022

# సరాయిఘాట్ శౌర్య చక్రవర్తి

మహావీరుడు లచిత్ బర్ఫుకన్ నా బాల్య స్మృతులలో ఒక ఎర్ర మందారం. 1982లో ఏడవ తరగతి విద్యార్థిగా మా చరిత్ర పాఠ్య గ్రంథంలో ఆయన గురించి చదివాను. ఆ పఠనం నా మనసుపై చెరగని ముద్రవేసింది. ఆ పాఠాన్ని ఒక సారి కాదు, రెండు సార్లు కాదు, అనేక సార్లు చదివాను. ఆ వీరుని శౌర్య సాహసాలు నా ఆలోచనలను ఆవహించాయి.కాలంలో ముందుకు ప్రయాణిస్తున్న కొద్దీ లచిత్ గురించి మరింతగా తెలుసుకునేందుకు ఎన్నో చరిత్ర గ్రంథాలు చదివాను. ఎందుకనో ఒక అంతరం, ఒక లోపం కొట్టొచ్చినట్టుగా కనిపించాయి. అవి నాకు మనస్తాపం కలిగించాయని మరి చెప్పాలా? మొగల్ సామ్రాజ్యం గురించి అధ్యాయాలకు అధ్యాయాలు రాసిన చరిత్రకారులు భారతదేశ మహా సాహస సైనికుడు లచిత్ బర్ఫుకన్ గురించి ముక్తసరిగా ప్రస్తావించడం బాధ కలిగించదూ? ఈశాన్య భారత దేశంలో మొగల్ సామ్రాజ్య విస్తరణను విజయవంతంగా నిలిపివేసిన సైనిక తంత్రజ్ఞుడు లచిత్. మరి ఆయన శౌర్యాన్ని సంస్మరించుకోవడానికి సంకోచమెందుకు? ఒక జాతిగా మనం స్టాక్ హోమ్ సిండ్రోమ్ కు (తనను బంధించిన లేదా జయించిన వ్యక్తి పట్ల ప్రేమానురాగాలను చూపే లక్షణం) బాధితులమయ్యామా? కాకపోతే మన సొంత మహా వీరులను విస్మరించి దురాక్రమణదారులను గౌరవించడమేమిటి?ఆనాటి చరిత్ర గ్రంథాలలో అసోం గురించిన ప్రస్తావనలు కేవలం గత 200 సంవత్సరాలకు పరిమితమయి ఉండేవి! చదువరులకు ఇది ఎటువంటి భావన కలిగించేవో చెప్పనా? బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇండియాను తమ నియంత్రణలోకి తీసుకున్న తరువాత మాత్రమే అసోం, ఇతర ఈశాన్య భారత ప్రాంతాల చరిత్ర ప్రారంభమయిందనే తప్పుడు అభిప్రాయాన్ని కలిగించేవి. ఈశాన్య భారతదేశాన్ని ఒక సుదూర ప్రాంతంగా, అదీ, ఒక కావలి స్థావరంగా మాత్రమే అని విశ్వసించిన భావ వాతావరణ ప్రభావితులైన చరిత్రకారులు మాత్రమే అసోంను, ఆమె మహాపుత్రులను అలా చిన్నచూపు చూశారని నేను అనివార్యంగా అనుకుంటున్నాను. లచిత్ బర్ఫుకన్ 400 జయంతిని ఆత్మనిర్భర్ భారత్ జరుపుకుంటున్న ప్రస్తుత సందర్భంలో ఆ మహా శౌర్య ధనుడి గురించి నా సహచర భారతీయులకు రేఖా మాత్రం గానైనా తెలియజేయడం నా విధ్యుక్తధర్మంగా భావిస్తున్నాను. అసోంలోని కొన్ని ప్రాంతాలను మొగల్ సైన్యాలు ఆక్రమించుకున్న తరుణంలో అహోం రాజు చక్రధ్వజ్ సింహ (1663-69) తన సైనిక దళాల కమాండర్ -ఇన్ -చీఫ్ గా లచిత్ బర్ఫుకన్ను నియమించాడు. ఎట్టి పరిస్థితులలోను మొగల్ చక్రవర్తులకు లొంగిపోకూడదని చక్రధ్వజ్ గట్టిగా సంకల్పించుకున్నాడు. అందుకే ఔరంగజేబ్ తన గౌరవార్థం పంపిన ఉత్తరీయాన్ని ధరించేందుకు చక్రధ్వజ్ తిరస్కరించాడు. పరాయి రాజుల సామంతుడిగా ఉండడం కంటే వీర మరణం పొందడమే మేలు అని ఆయన తన ఆస్థానికులకు స్పష్టం చేశాడు. రాజు అంతరంగాన్ని అర్థం చేసుకున్న లచిత్ బర్ఫుకన్ అహోం గడ్డ నుంచి మొగల్ సైనికులను తరిమి గొట్టేందుకు సంకల్పించుకున్నాడు.ఆ తరుణంలో అహోం సైనికులు నైతిక స్థైర్యాన్ని కోల్పోయి వున్నారు. అనితర సాధ్యమైన ధైర్య సాహసాలతో, తమలో ఆత్మ విశ్వాసాన్ని పాదుగొల్పగల కమాండర్ కోసం వారు వేచివున్నారు. అదే సందర్భంలో అహోం సైనిక దళాల ప్రధానాధికారిగా లచిత్ బర్ఫుకన్ నియమితుడయ్యాడు. అహోం సైనికులలో ఎనలేని ఉత్సాహాన్ని నింపి, వారిని యుద్ధానికి సర్వసన్నద్ధం చేయడంలో లచిత్ సఫలమయ్యాడు.చరిత్రాత్మక సరాయిఘాట్ యుద్ధం (1671) లచిత్ సైనిక ప్రతిభాపాటవాలకు పదును పెట్టింది. మొగల్ సైన్యంతో పోలిస్తే అహోం సైన్యానికి వనరులు తక్కువ, సైనిక దళాలూ తక్కువే. పైగా అది సుశిక్షిత స్థాయీ సేన కాదు. అయినప్పటికీ రాజ్ పుత్ కమాండర్ రామ్ సింగ్ నేతృత్వంలోని మహా శక్తిమంతమైన మొగల్ సైన్యాన్ని లచిత్ ఓడించాడు. శక్తి అంటే సంఖ్యాబలం కాదని, అందుబాటులో ఉన్న వనరులను విచక్షణాయుతంగా, సృజనాత్మకంగా వినియోగించుకోవడం ద్వారా ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మలుచుకోవడమేనని సరాయి ఘాట్ యుద్ధంలో లచిత్ బర్ఫుకన్ నిరూపించాడు. అసమాన ధైర్య సాహసాలు, మొక్కవోని దీక్షా దక్షతలతో పోరాడి ఆ మహావీరుడు తన మాతృభూమి స్వాతంత్ర్యాన్ని సంరక్షించాడు. లచిత్ సైనిక ప్రతిభ విశిష్టత ఏమిటి? ప్రత్యర్థితో తలపడే సమయాన్ని, ప్రదేశాన్ని అనూహ్యంగా మార్చివేయడమే ఆయన సైనిక ఎత్తుగడల ప్రతిభా విశేషంగా చెప్పవచ్చు. మైదాన ప్రాంతంలో కాకుండా నదీజలాలపై తన యుద్ధ వ్యూహాన్ని అమలుపరిచి మొగల్ సేనను చిత్తుచేసిన అసమాన సైనిక వ్యూహకర్త లచిత్. అటువంటి సైనిక నిపుణుడు ప్రపంచంలోనే చాలా అరుదు. అహోం రాజ్యం సముద్ర తీరాన లేకపోయినప్పటికీ శక్తిమంతమైన నావికా సేనను నిర్మించిన ప్రపంచ ఏకైక సైనికాధికారి లచిత్. నావికా యుద్ధంలో మొగల్ సైన్యానికి అనుభవం గానీ, నైపుణ్యంగానీ లేదు. బ్రహ్మపుత్ర ఉధృత ప్రవాహాల నుంచి యుద్ధ నావలను కాపాడే రేవుగా గౌహతిలోని దిఘాలిపుఖురిని లచిత్ ఉపయోగించుకున్నాడు. అ ప్రదేశంలోనే ఆ యుద్ధనావలలో ఫిరంగి గుండ్లు, ఇతర ఆయుధాలను వినియోగానికి సంసిద్ధంగా ఉంచాడు. మొగల్ కమాండర్ రామ్ సింగ్ ఊహించని యుద్ధ తంత్రమిది. అది ఫలించింది. సరాయి ఘాట్లో బ్రహ్మపుత్ర చాలా సన్నగా ఉండి ప్రత్యర్థి సేనపై నావికా దాడికి అన్ని విధాల అనుకూలంగా ఉంటుంది.సరాయి ఘాట్ యుద్ధం మధ్యయుగాల నాటి మరో చరిత్రాత్మక యుద్ధం మాత్రమే కాదు. మొగల్ సామ్రాజ్యంపై అసోం, ఈశాన్యభారత ప్రాంతాల అస్తిత్వ, నాగరికత విజయమది. మధ్యయుగాల ఆరంభం నుంచి లూటీదారులైన విదేశీ దురాక్రమణదారుల నుంచి భారతీయ నాగరికతా విలువలను కాపాడేందుకు రాణా ప్రతాప్, ఛత్రపతి శివాజీ లాంటి మహా వీరులు వీరోచిత పోరాటాలు చేశారు. ఆ కోవలోని వాడే లచిత్ బర్ఫుకన్ . ఆ మహావీరుల చరిత్ర, చైతన్యశీల స్మృతులే బ్రిటిష్ వలసపాలనకు వ్యతిరేకంగా భారతీయుల సుదీర్ఘ పోరాటానికి ఎనలేని స్ఫూర్తినిచ్చాయి.సరాయిఘాట్ యుద్ధ సమయంలో లచిత్ బర్ఫుకన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడని చరిత్ర కథనాలు వివరిస్తున్నాయి. యుద్ధ క్షేత్రానికి దూరంగా ఉండాలని కూడా వైద్యులు సలహా ఇచ్చినట్టు అవి పేర్కొన్నాయి. అయితే యుద్ధక్షేత్రంలో తాను లేక పోతే సైనికులు పోరాట స్ఫూర్తి కోల్పోతారని లచిత్ భావించాడు. 'నా దేశ ప్రజలు శత్రుసేనల ఆక్రమణకు లోనై నానా బాధలు పడుతున్నప్పుడు, నా సేనలు మొక్కవోని ధైర్యంతో పోరాడుతూ ప్రాణ త్యాగాలు చేస్తున్న తరుణంలో కేవలం అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకోవడానికి నేనెలా సిద్ధమవుతాను? అటువంటి ఆలోచన ఎలా చేస్తాను? నా దేశం, నా ప్రజలు ప్రమాదంలో ఉన్నప్పుడు యుద్ధ రంగం నుంచి భార్యా బిడ్డల వద్దకు ఎలా వెళతాను?' అని లచిత్ భావావేశంతో అన్నట్టు చరిత్ర కథనాలు తెలిపాయి. అవును, లచిత్ దేశభక్తుడు. ఆయన దేశాభిమానం స్వప్రయోజనాలను ఆశించేది ఎంత మాత్రం కాదు. అసాధ్య యుద్ధాలను జయించే ధైర్యం, స్ఫూర్తి ఎవరికైనా ఎలా వస్తుంది? మాతృభూమిని నిస్వార్థంగా ప్రేమించినప్పుడే కాదూ? అవును భారత మాతను మనం నిస్వార్థంగా ప్రేమించడం ద్వారా మాత్రమే మనం ఎటువంటి విషమ యుద్ధాలను అయినా జయించగలమనేది లచిత్ బర్ఫుకన్ జీవితం నుంచి నేను నేర్చుకున్న పాఠాలలో ఒకటి. ఆయన విజయ గాథ నాకు ఒక నిరంతర స్ఫూర్తి. తొలుత దేశం, ఆ తరువాతనే కుటుంబం, స్వీయక్షేమమైనా అన్న తాత్వికత మనసును నిండుగా ఆవహించినప్పుడే ఎటువంటి సవాళ్లు, మహా విపత్తులనైనా అసాధారణ ధైర్య సాహసాలతో ఎదుర్కోగలుగుతాము.

# ఏడాదిన్నర ముందే వేడెక్కుతున్న దేశం!




చూడగా చూడగా, తెలంగాణ రాష్ట్రాన్ని జేబులో వేసుకోవడం వాళ్లకు అత్యంత అవసరంగా కనిపిస్తోంది. మునుగోడులో ద్వితీయస్థానమే రేపటి ప్రథమస్థానమన్న సంతృప్తితో ఉత్సాహపడతారని, తీరికగా వ్యూహరచన చేస్తూ, అంతిమ లక్ష్యం రెండువేల ఇరవై మూడా, లేక ఇరవై ఎనిమిదా అన్నది నిర్ణయించుకుంటారని అనుకున్నాము. కానీ, విచికిత్సా లేదు, విరామమూ లేదు. వెంటనే రంగంలోకి దిగారు. సమస్త జాతీయసంస్థల పటాలాలు మోహరించాయి. కొనుగోలు కుంభకోణం దర్యాప్తు కొంత రెచ్చగొట్టి ఉండవచ్చును కానీ, ఇంతటి వేగానికి అది కారణం కాదనిపిస్తుంది. మొత్తానికి వాళ్లకు చాలా తొందరగా ఉన్నది. అందుకు రెండు కారణాలు ఉండవచ్చు. ఒకటి వేడిగా ఉన్నప్పుడే ఇనుమును వంచాలి. తెలంగాణలో రాజకీయ ఉష్ణోగ్రతలు బాగా తీవ్రంగా ఉన్నాయి. వారి అదృష్టవశాత్తూ, కాంగ్రెస్ ఇంకా గోరువెచ్చగానే మిగిలిపోయింది. ప్రభుత్వం మీద జనంలో వ్యతిరేకత బాగానే ఉన్నది. అనువైన సమయం కాబట్టి అధికులమనవచ్చునని అనుకోవడంలో బిజెపి తప్పులేదు. మరొక కారణం, 2024 ఎన్నికలు. ఆనాటికి, బిజెపికి లెక్క తక్కువపడవచ్చు. పాత స్థానాలలో నష్టం జరిగితే, కొత్తస్థానాలతో భర్తీ చేసుకోవచ్చు. బిజెపి బలానికి కొత్త చేర్పు ఇవ్వగల రాష్ట్రంగా తెలంగాణ కనిపిస్తున్నది. ఈ రెంటిలోనూ రెండో కారణవే ప్రధానమయినది కావచ్చు. నిజానికి, స్నేహం కుదిరితే, కెసిఆర్ తన లోక్ సభ సీట్లతో బిజెపికి మద్దతు ఇస్తారు, గత వైఖరులను బట్టి చూస్తే, అందుకు ఆయనకు సైద్ధాంతిక అభ్యంతరాలేమీ ఉండవు కూడా. కానీ, అరువు బలం మీద బిజెపికి ఇప్పుడు ఆసక్తి లేదు. తమకు ఇప్పట్లో ఆశ లేని చోట్ల జగన్ మోహన్ రెడ్డి వంటి లొంగుబాటు మిత్రుడు కావాలి కానీ, తెలంగాణలో అవసరం లేదు. బిజెపితో కెసిఆర్ దూరం జరగడం కాదు, బిజెపి కూడా కెసిఆర్ను దూరం పెడుతున్నది, అందువల్లనే కెసిఆర్ తప్పనిసరి యుద్ధం చేయవలసిన పరిస్థితిలో పడ్డారు. అతి ప్రమాదకరమైన యుద్ధంలోకి అనివార్యంగా ప్రవేశించారు. బలాఢ్యుడితో తలపడివలసి వచ్చే బక్కమనిషి మీద జనానికి సానుభూతి ఏర్పడుతుందని బిజెపి గమనించాలి. ఎంపిక చేసిన వేటలు వికటించగలవని గుర్తించాలి. ఇంతకీ 2024 బిజెపికి ఎందుకు ముఖ్యం? 'మేం అయిదేళ్లు పాలించిపోవడానికి రాలేదు, యాభై ఏళు పాలించడానికి వచ్చాం' అని అమిత్ షా అంటుంటారు. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పటి ఎన్డిఎ -1 లాగా అధికారంలో ఉండడానికి మోదీ, షా లు ఇష్టపడరు. కనీసం 2014 నుంచి 2019 దాకా గడచిన ఎన్డిఎ 2 లాగా ఉండడం కూడా వారికి ఇష్టం లేదు. ప్రస్తుత హయాంలో లోక్ సభలో తిరుగులేని బలం ఉన్నదికానీ, అరకొర రాజ్యసభ ఇబ్బంది పెడుతూనే ఉన్నది. ఆ కొరవ కూడా ఉండకూడదు. కాంగ్రెస్కు ఆ యాభై మంది కూడా ఉండకూడదు. అప్పుడు మాత్రమే వారు అనుకున్న మరి కొన్ని లక్ష్యాలను నెరవేర్చుకోగలరు. 2025లో భారత రిపబ్లిక్ అమృతోత్సవాలు, అదే సంవత్సరం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతవార్షికోత్సవాలు. దేశానికి కొత్త రాజ్యాంగం కాకున్నా, రాజ్యాంగానికి కొత్త దిశ, వీలైతే దేశాన్ని హిందూరాష్ట్రగా ప్రకటించడం వంటి పరిణామాలు జరగవచ్చు. అందుకు తిరుగులేని బలం కావాలి. తమ ఉనికి దక్షిణాదిలో కనీసం రెండు రాష్ట్రాలలో బలంగా ఉంటే, అది తాము సంకల్పించిన మౌలిక మార్పులకు విశ్వసనీయత అందిస్తుంది. అందుకని, 2023లో తెలంగాణ ఎన్నికలు బిజెపికి చాలా కీలకం.సాధారణ ఎన్నికలు జరిగి మూడున్నర సంవత్సరాలు మాత్రమే అయింది. ఇంకా ఏడాదిన్నరకు పైగా సమయం ఉండగానే, వాతావరణం వేడెక్కడం మొదలయింది. రాహుల్ గాంధీ పాదయాత్ర ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠను మరమ్మత్తు చేయడానికి, తద్వారా, కాంగ్రెస్ సంస్థపై ఆయన పట్టును పెంచి, అంతిమంగా పార్టీకి కొత్త బలం తేవడానికి ఉద్దేశించింది. జాతీయ మీడియా ఆయన ప్రయత్నాన్ని దారుణంగా అప్రధానం చేస్తున్నది. రాహుల్ యాత్ర, దేశంలోని ప్రజాస్వామిక వాదులందరూ ఆహ్వానించవలసిన అంశంగా చెబుతూ, సామాజిక శాస్త్రవేత్త, పాత్రికేయులు యోగేంద్రయాదవ్, పెనుప్రమాదాన్ని నివారించడానికి 2024 ఎన్నికలు తుది అవకాశమని, ఇప్పుడు కాకపోతే, మరెప్పుడూ ఆ అవకాశం రాదని అన్నారు. చివరి అవకాశమని ఆవేశతీవ్రత వల్ల ఆయన వక్కాణించి ఉండవచ్చును కానీ, అనేక ప్రయత్నాలు ఈ యాత్రలో భాగమైపోయి, నిజంగానే మెజారిటీవాద, ఆధిపత్య మతతత్వ శక్తులను బలహీనపరచడానికి అవకాశం దొరుకుతుందని యాదవ్ విశ్వసిస్తున్నారు. ఆయన ఆశిస్తున్నట్టుగానే, అన్నిరాష్ట్రాలలో పౌరసమాజం ప్రతినిధులు యాత్రలో భాగమై, సంఘీభావం చెబుతున్నారు. యాత్రలో భాగంగా, హైదరాబాద్ వచ్చినప్పుడు, ప్రజాపక్ష మేధావులు కొందరితో కలిసి రాహుల్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం నాకు దొరికింది. చూసిన వెంటనే ఆయనలో వెంటనే గమనించిన అంశం, అలసట లేదు, ఆత్రుత లేదు, తాను చేస్తున్న చిన్న ప్రయత్నం దీర్ఘకాలికంగా ఫలితం సాధిస్తుందన్న నమ్మకం ఉంది. జనంతో చేస్తున్న ఈ నడక ద్వారా ఆయన చాలా నేర్చుకుంటున్నారు. ముఖ్యంగా వివిధ శ్రేణుల ప్రజల ఆకాంక్షలు, మనోభావాలు, అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ఎందుకు తెలంగాణలో కూడా యువకులు మతతత్వం వైపు ఆకర్షితులు అవుతున్నారు అని ఆయన ప్రశ్నించారు. ప్రజావ్యవహారాలలో ఇంతటి అలక్ష్యాన్ని, అహంకారాన్ని ప్రదర్శించే రాష్ట్రప్రభుత్వాన్ని చైతన్యవంతులైన తెలంగాణ ప్రజలు ఎట్లా సహిస్తున్నారు అని ఆయన ఆశ్చర్యపోయారు. మతతత్వ వ్యాప్తి సాంస్కృతిక, సామాజిక మాధ్యమాల ద్వారా అధికంగా జరుగుతున్నప్పుడు, ఆ రంగంలో కాంగ్రెస్ కూడా నిబద్ధ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి కదా అన్న సూచనతో ఆయన ఏకీభవించారు. రాహుల్ చేస్తున్న ప్రయత్నంలో 2024 గురించిన స్పృహ అంతర్లీనంగా ఉండవచ్చును కానీ, ఆ గడువుకు సంబంధించిన ఒత్తిడి ఉన్నట్టు లేదు. ఇంకా దాదాపు మూడునెలల పాటు సాగే యాత్రలోనూ, ఆ తరువాత ఏడాదికి పైగా ఉన్న వ్యవధిలోనూ చాలా జరగవచ్చు. ఆయన సమకూర్చుకున్న మిత్రులు, అనివార్యంగా చేరవలసివచ్చే పొత్తుదారులు ఎందరో సమీకృతమవుతారు. మీడియా వక్రీకరించిన తన ప్రతిబింబాన్ని ఆయన తన శ్రమ ద్వారా, నిబద్ధత ద్వారా సరిదిద్దుకుంటున్నారు. కుటిల విమర్శలు ఆయనకే మేలుచేస్తాయని తెలుసుకుని, సామాజిక మాధ్యమ వీరులు వెనక్కు తగ్గారు. ధైర్యం, ఆర్ద్రత, సంకల్పం నిండిన మాటలు అనేకం ఆయన మాట్లాడుతున్నారు. ఆర్ఎస్ఎస్ను నేరుగా ప్రస్తావిస్తూ విమర్శించడం, మోదీ ప్రభుత్వ కార్పొరేట్ మిత్రులను కూడా వేలెత్తి చూపించడం కాంగ్రెస్ నాయకుడిగా రాహుల్ చేస్తున్న సాహసమనే చెప్పాలి. అంతిమంగా ఆయన ఎట్లా పరిణమిస్తాడో తెలియదు కానీ, ఈ చారిత్రక సందర్భంలో మాత్రం, ప్రత్యామ్నాయవాదులకు ఒక ఆధారపడదగిన శక్తిగా రూపుదిద్దుకుంటున్నారు.ప్రజారంగానికి సంబంధించిన మరొక ఆసక్తికరమైన వ్యక్తిని కలిసిన అనుభవాన్ని కూడా ఇక్కడ ప్రస్తావించాలి. ఆయన దీపాంకర్ భట్టాచార్య. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి. బిహార్ ఎన్నికల్లో 12 శాసనసభా స్థానాలను గెలుచుకుని దేశవ్యాప్తంగా వామపక్ష అభిమానులను ఉత్సాహపరిచింది ఆయన పార్టీయే. 2024 అన్నది జీవన్మరణ సమస్య ఏమీ కాదంటారు భట్టాచార్య. 2024 తప్పనిసరిగా ఒక అవకాశమే. సందేహం లేదు. కానీ, మళ్లీ బిజెపి గెలిచినంత మాత్రాన దేశమంతా లొంగిపోయి ఉండదు కదా, ప్రయత్నాలు కొనసాగుతాయి అన్నారాయన. ఒకవేళ నరేంద్రమోదీ 2024లో ఓడిపోయినా, పర్యవసానాలు ఏమంత సాఫీగా ఉండవని కూడా ఆయన హెచ్చరించారు. తాను ఓడిపోయిన ఎన్నికను ట్రంప్ అంగీకరించలేదు, కాపిటల్ మీదనే దాడికి ప్రోత్సహించాడు. అమెరికాలోని సమస్త వ్యవస్థలూ ఏకమై అతనిని కట్టడి చేయవలసి వచ్చింది. ప్రజాస్వామిక వ్యవస్థలు బలహీనంగా ఉన్న భారత్లో అంతకు మించిన పరిణామాలు జరగవచ్చునని భట్టాచార్య అన్నారు. '1977 నాటి పరిస్థితితో 2024 ను పోలుస్తున్నారు కొందరు, నాటికీ నేటికీ తేడా ఉన్నది. ఎమర్జెన్సీని సడలించి ఇందిరాగాంధీ ఎన్నికలు నిర్వహించారు, మనం అప్రకటిత ఎమర్జెన్సీలోనే 2024 ఎన్నికలను ఎదుర్కొనవలసి ఉన్నద'ని ఆయన హెచ్చరించారు. కలవకపోతే మనుగడ లేదని విభిన్న శక్తులు ఆనాడు సమీకృతమయ్యాయని, ఇప్పుడు కూడా బిజెపియేతర శక్తులు ఆ అవశ్యకతను గుర్తిస్తేనే ఉమ్మడి ప్రయత్నాలు సాధ్యమని భట్టాచార్య చెప్పారు. కాంగ్రెస్ లేని ప్రతిపక్ష ఐక్యతను కెసిఆర్ ఆశించడం సరికాదని అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని రాజకీయంగా ఓడిస్తే సరిపోదని, వారు సమాజంలోకి జొప్పించిన వాతావరణంతో చాలా కాలం పోరాడాలని అన్నారాయన. ప్రజాస్వామ్యాన్ని అన్ని స్థాయిలలో, అన్ని రంగాలలో పటిష్ఠం చేయడమే మెరుగైన భవిష్యత్తుకు మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంతకూ, 2024 భారత ప్రజలకు ఏమిటి? ఏ రాజకీయపక్షమూ సుదీర్ఘకాలం అధికారంలో ఉండగలగడం కానీ, మౌలికాంశాలను యథేచ్ఛగా సవరించగలగడం కానీ వాంఛనీయం కాదు. ప్రత్యామ్నాయం, ప్రతిపక్షం ప్రజల హక్కు. విపరీత జనామోదం భయానకమైనదని జర్మనీ అనుభవం చెబుతున్నది. తనను తాను వివేకవంతమైన మార్గంలోకి మళ్లించుకోవడానికి భారతీయ సమాజం ఎటువంటి ప్రయత్నాలు చేస్తుందో, వాటికి లభించే సానుకూలతలు, ప్రతికూలతలు ఏమిటో రానున్న ఏడాదిన్నర ఉద్రిక్తకాలంలో పరిశీలించవచ్చు.

# దళితుల ఐక్యత... రాజ్యాధికార ప్రతీక

## దళిత బహుజనుల ఐక్యవేదికగా యునైటెడ్ దళిత ఫ్రంట్ : ఆరేపల్లి రాజేందర్



సమాజంలో దళితుల పరిస్థితి చాలా దారుణంగా, దయనీయంగా ఉంది. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు దాటినా దళితులు ఇంకా చాలా చోట్ల అణచబడుతూనే ఉన్నారు.ఆర్థికంగా కుంగిపోయి వెనుకబడి ఉన్నారు. సామాజికంగా కూడా అణచబడుతున్నారు. దళితుల మీద ఎన్నో అరాచకాలు, అవమానాలు జరుగుతున్నాయి. ఉన్నత విద్య ఉన్నా ఉద్యోగాలలో వెనకబడి ఉన్నారు. దళిత ఉద్యోగులు కూడా చాలా చోట్ల వివక్షకు గురి అవుతున్నారు. వివిధ రకాలుగా కుల వివక్షకు లోనవుతున్నారు. దళితులు రాజకీయంగా కూడా రాణించ లేకపోతున్నారు. అందుకే దళిత బహుజన సంఘాలన్నీ ఏకం కావాలి. మాదిగ సంఘాలు మాల సంఘాలలో ఐక్యత రావాలి. మొన్న చూసాం మునుగోడు ఉపఎన్నికలు ఎవరికి వారు నామినేషన్ వేశారు. అలా కాకుండా అందరం కలిసి ఐక్యతగా ప్రయత్నిస్తే రాజ్యాధికారం వైపు అడుగులు వేయవచ్చు. దళితులందరిని ఒక తాటి మీదికి తెచ్చి ఐక్యత చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే యునైటెడ్ దళిత ఫ్రంట్ ఏర్పాటు చేసి దళిత బహుజనులను ఆహ్వానిస్తున్నాం.ఎవరికి వారే ఉద్యమాలు చేస్తే ఏం లాభం లేదు.దళిత బహుజనులు ఐక్యతగా ఉద్యమాలు చేస్తే ప్రయోజనం ఉంటుంది. ఎంతో దయానియమైన పరిస్థితులలో ఉన్న దళితులు ఉన్నారు. ఈ సమాజంలో ఎక్కువ కష్టపడి పనిచేసేది దళితులే. చిన్న చిన్న మనస్పర్థలు పక్కన పెట్టి ఆర్థిక, సామాజిక రాజకీయంగా అభివృద్ధి జరగాలి. లక్ష్యం ఒకటే అయినప్పటికీ ఎవరికి వారు సంఘాలుగా విడిపోయి రాజ్యాధికారాన్ని సాధించుకోలేకపోతున్నాం మన లక్ష్యం వైపు నడవాలంటే ఐక్య ఉద్యమాలు చేయాలి. చిన్న చిన్న విషయాలలో కూడా వివక్షకు గురి అవుతున్నాం. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అణిచివేయబడుతున్నాం.అందుకే దళిత బహుజనులంతా ఏకమైతే మనం సఫలీకృతమై రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేసి భవిష్యత్ తరాలకు మార్గం చూపి మార్గదర్శకుల మవుతాం.

# జనవరిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

## రోడ్లు భవనాలు గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

వికారాబాద్ బ్యూరో 24 నవంబర్ ప్రజా పాలన : రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను 2023 జనవరి 15 నాటికి లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధం చేయాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి అయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి, రెండు పడక గదుల గృహ నిర్మాణం పురోగతి, పోడు భూములు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ ప్రకృతి వనాలు, తదితర అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేలా వంద శాతం సబ్సిడీతో పంపిణీ చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రాజెక్టు ను రూపొందించారని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో మార్గదర్శకాల ప్రకారం జిల్లా కలెక్టర్ లు వారి పరిధిలో నిర్మాణం పూర్తయిన, తుది దశలో ఉన్న ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని మంత్రి సూచించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించిన గ్రామం, పట్టణ పరిధిలో అధిక సంఖ్యలో అర్హులైన లబ్ధిదారులకు ఉన్న నేపథ్యంలో లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని, మిగిలిన అర్హులు వివరాలతో వెయిటింగ్ లిస్టు జాబితా తయారు చేయాలని మంత్రి సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, పూర్తయిన ఇండ్ల పంపిణీ క్షేత్ర స్థాయిలో సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులకు సూచించారు. రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ పూర్తయిన లబ్ధిదారుల వివరాలు ప్రభుత్వ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్ వంటి మౌళిక వసతుల కల్పనకు రూ.205 కోట్లు మంజూరు చేశామని, నిధులను వినియోగించుకుంటూ మౌళిక వసతుల కల్పన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. 18 వేల కోట్ల ప్రాజెక్టులో భాగంగా ఇప్పటి వరకు 11,990 కోట్ల రూపాయల బిల్లులు చెల్లించామని, నిధులకు ఎలాంటి కొరత లేదని, రాష్ట్ర వ్యాప్తంగా తుది దశ నిర్మాణంలో ఉన్న 40 వేల రెండు పడక గదుల ఇండ్లు వేగవంతంగా పూర్తి జరిగేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వేగం పెంచాలని, ప్రతి వారం పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామని , జనవరి 15 నాటికి లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, తుది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణం, మౌళిక వసతుల కల్పన వంటి అంశాల పై జిల్లాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని అయన సూచించారు. జిల్లాలో పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని తేదీ నిర్ణయించుకొని పంపిణికి సిద్ధం చేయాలన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిఖిల మాట్లాడుతూ జిల్లాలో 3800 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైనవని, 1026 డబల్ బెడ్ రూమ్ పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని, మరో 1251 ఇండ్ల పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని వీటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రతిరోజు పనులను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. జిఓ 58, 59 క్రింద 869 దరఖాస్తులు రాగా ఈరోజు స్క్రుటనీ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పెండింగ్ లో ఉన్న ధరణి కేసుల పరిష్కారం వారం రోజులలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ,జిల్లా రెవిన్యూ అధికారి అశోక్ కుమార్, ఆర్డీవో విజయకుమారి, డి ఆర్ డి ఓ కృష్ణన్, గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి :టీపీసీసీ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధరణి సమస్యలు పరిష్కరించాలంటూ రెవెన్యూ అధికారికి మెమొరడం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కొండు ప్రవీణ్ మండలపార్టీ అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ నాయకులు ధనరాజ్ గౌడ్ ,రాష్ట్ర ప్రతినిధి సునీల్, కౌన్సిలర్లు దర్శన్, ఆకుల నందు ,మోహన్ నాయక్ పంది శంకరయ్య ,విశాల సాగర్ యూత్ కాంగ్రెస్ మండలా అధ్యక్షుడు మంకాల కరుణాకర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న.... అశ్వాపురం మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్



అశ్వాపురం (ప్రజా పాలన.) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లో గొర్రెముచ్చు భాస్కర్ గారి ప్రథమ పుత్రిక నిశ్చితార్థ వేడుకలు పాల్గొని కాబోయే వధూవరులను అక్షింతలు వేసే ఆశీర్వదించిన.....అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారికి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నెల్లిపాక సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ, మల్లెలమడుగు గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి,దాసరి దాసు,కాశిమల్ల రాదకృష్ణ,కత్రం రాము,మంద్రు నరసింహావు,తదితరలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలి: రసమయి



శంకరపట్నం నవంబరు 24 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో రసమయి బాలకిషన్ విస్తృతంగా పర్యటించి, లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కేశవపట్నం లోని ఖబరస్థాన్ల ప్రహరీ గోడ నిర్మాణాలకు శంఖుస్థాన చేశారు. అనంతరం జరిగిన టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి హాజరయ్యారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు టీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే రసమయి గారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రసమయి మాట్లాడుతు....డిసెంబర్ 01న మండల కేంద్రం లో నిర్వహించబోయె టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన నికి అన్నీ గ్రామాలనుంచీ ప్రజలు టీఆర్ ఎస్ కార్యకర్తలు అదిక సంఖ్యలో హాజరు కావాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమమోలో జెడ్ పి టి సి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ మండల శాఖ అద్యక్షుడు గంట మహిపాల్ తధితరులు పాల్గొన్నారు

## తహాశీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ దర్నా



శంకరపట్నం నవంబరు 24ప్రజాపాలన ప్రతినిధి: రైతుల సమస్యలపై ధరణి పోర్టల్ వాళ్ళ రైతులకు కలిగే ఇబ్బందులపై టి పి సి సి ఆదేశాల మేరకు శంకరపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మండల శాఖ ఆద్వర్యం లో ఈ రోజు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2006 అటవీ భూముల హక్కు చట్టం ద్వారా నిషేధిత జాబితాలో ఉన్న భూములను భూహక్కు దారుల సమస్యలను గ్రామ సభ ద్వారా పరిష్కారం చూపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమమో లో కాంగ్రెస్ నాయకులు తధితరులు పాల్గొన్నారు

## మణుగూరు మండలం లంక మల్లారం ఎస్సి సెల్ బి. ఆర్. ఎస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులతో విస్తృస్తాయి సమావేశం



మణుగూరు (ప్రజా పాలన.):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు గౌ:శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు.మణుగూరు మండలం బి. ఆర్. ఎస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు గంగారపు రమేష్ గారి అధ్యక్షతనముఖ్య అతిధిలు పినపాక నియోజకవర్గం బి. ఆర్. స్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్ ఆధ్వర్యంలో లంక మల్లారం ఎస్సి సెల్ గ్రామ కమిటీ సభ్యులతో సమావేశం అయ్యి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చిచటం జరిగింది.అదేవిధంగా పినపాక నియోజకవర్గం బి. ఆర్. ఎస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికై ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నది అనీ అన్నారు,తెలంగాణ ప్రభుత్వం అంకిత భావంతో దళిత బందు పథకం ప్రవేశ పెట్టి 10 లక్షలు రూపాయలు ఇచ్చి దళితులు ఆర్థికంగా వెనకబడకుండా ఉండాలనికీ దోహదం చేసింది అనీ అన్నారు.దళితబందు పథకం మీద వస్తున్న వార్తలు ఎవ్వరు నమ్మవద్దు అనీ, ఈ పథకం 7సంవత్సరాల ప్రోగ్రామ్ అనీ, అర్హులైన దళిత కుటుంబాలు అందరికి ఈ పథకం అందుతుంది అన్నారు.పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు గౌ:శ్రీ రేగా కాంతారావు గారు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనుల గురించి మీ గ్రామంలో ప్రజలకు తెలియజేసే భాధ్యత కమిటీ వారిదే అనీ అన్నారుఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం బి. ఆర్. ఎస్ పార్టీ పరిశీలుకులు తడికమల్ల ప్రభుదాస్, మణుగూరు మండలం ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి కట్ట రాజకుమార్,సీనియర్ నాయకులు మేకల రవి, వేముల లక్ష్మణ్, రావులపల్లి వెంకటేశ్వర్లు, చెరుకు సుధ,అశ్వాపురం మండలం బి. ఆర్. ఎస్ పార్టీ ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి వల్లెపోగు రాము,కల్యాణపురం గ్రామశాఖ అధ్యక్షులు వెన్న సంగీతరావు, బాజిబాబా, చంద్రు, మణుగూరు మండలం ఎస్సి సెల్ కమిటీ కార్యవర్గ సభ్యులు, నాయకులు,గ్రామస్తులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో అధ్వానంగా తయారైన సెల్ వన్ సేవలను పునరుద్ధరించాలి ఐ ఎఫ్ టి యు నాయకులు నా సర్ పాషా



మణుగూరు (ప్రజా పాలన.):గత మూడు రోజులుగా మణుగూరు ఏరియాలో పూర్తిగా నిలిచిపోయి అద్వానంగా తయారైన సెల్ వన్ (బిఎస్ఎన్ఎల్) సేవలను పునరుద్ధరించాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సెల్ వన్ వినియోగదారుడు నా సర్ పాషా సంబంధిత అధికారులను కోరారు, గురువారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో సింగరేణి సంస్థతో పాటు ఉద్యోగులు ,హెవీ వాటర్ ప్లాంట్, బి టి పి ఎస్ జాతీయ బ్యాంకులు తదితర సంస్థలు కూడా బిఎస్ఎన్ఎల్ సేవల పైనే ఆధారపడి ఉన్నాయని ఫోన్ సేవలే కాకుండా నెట్ బ్యాంకింగ్ ఇతరత్రా సేవలు కూడా బిఎస్ఎన్ఎల్ లావాదేవీలు జరుగుతుంటాయని కానీ సెల్ వన్ సేవలను చూస్తే అన్నిచోట్ల టవర్లు ఉంటాయి కానీ అన్నివేళలా సిగ్నల్ ఉండదు అనే సామెతగా తయారైందని ప్రభుత్వ రంగంపై మమకారం ఉన్నవాళ్లు కూడా ప్రైవేట్ రంగాన్ని ఆశ్రయించే స్థాయికి సెల్ వన్ సేవలు మారిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి మణుగూరు ఏరియాలో అధ్వానంగా తయారైన సెల్ వన్ సేవలను వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా పునరుద్ధరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ బిఎస్ఎన్ఎల్ వినియోగదారుడు డి సుధాకర్ పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహకారం: సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్



వికారాబాద్ బ్యూరో 24 నవంబర్ ప్రజా పాలన : అనారోగ్యముతో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పట్లూరు గ్రామానికి చెందిన బోయిని మల్లేశం మృతి చెందాడని సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బోయిని మల్లేశం మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చామని అన్నారు. అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించామని వివరించారు. ఇటీవల కాలంలో మృతుని అన్న వార్డు మెంబర్ బోయిని లాలయ్య మరణించారు. వారి కుటుంబంలో ఒకే సంవత్సరం ఇద్దరు అన్నదమ్ములు మరణించడంతో కాలనీ వాసులు కన్నీరు మున్నీరు అయ్యారు. మృతునికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. మృతుడు రైతు కావడంతో మృతునికి రైతు బీమా ఐదు లక్షలు మంజూరు చేయించి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకుంటుంది అని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ విషయం వ్యవసాయ అధికారి ఏఓ ప్రశాంత్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. రైతు బీమా త్వరగా అందేలా చూడాలని కోరారు. పరామర్శించిన వారిలో తెరాస గ్రామ అధ్యక్షులు జి. అశోక్, తెరాస నాయకులు జె. రాచయ్య, గోపాల్ పెద్దోళ్ల మోహన్, రాజు, తలారి నర్సిములు, చాపల నాగేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## కన్నుల పండుగగా కళా ఉత్సవం

### జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకాదేవి





వికారాబాద్ బ్యూరో 24 నవంబర్ ప్రజా పాలన : చిత్రలేఖనం, జానపద నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు, పాటల పోటీలు నిర్వహించామని జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకా దేవి తెలిపారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో జిల్లాస్థాయి కళా ఉత్సవ పోటీలను డైట్ కాలేజ్ వికారాబాద్ లో నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి 45 మంది ఎంపిక చేయబడిన విద్యార్థులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిని రేణుకాదేవి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో చదువుతో పాటు కళలలో కూడా ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. విద్యార్థి సమగ్ర అభివృద్ధి సాధించడమే విద్య యొక్క పరమ లక్ష్యం అని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు సెక్టోరియల్ అధికారి రవికుమార్ మాట్లాడుతూ పనిలో శ్రమలో అలసినపుడు కళలు సాంత్వన ఇస్తాయి. అలాగే విద్యార్థులకు ఒత్తిడిని తగ్గించడానికి కళలు సాయపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా నవాబుపేట్ ఎంఈఓ గోపాల్, ప్రధానోపాధ్యాయులు ఏ. వీరకాంతం, ఎన్. మల్లేశం, చిన్నికృష్ణ పాల్గొన్నారు.జిల్లా స్థాయిలో ఎంపిక అయిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేసినారు.

## రక్తపోటు మధుమేహ బాధితులు ఆరోగ్య నియమాలు పాటించాలి: డాక్టర్ ప్రశాంత్



బోనకల్ , నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలోని కలకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తపోటు, మధుమేహ బాధితులకు ఎన్ సి డి కిట్స్ ను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె ప్రశాంత్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మధుమేహ, రక్తపోటు బారిన పడినవారు ఎప్పటికప్పుడు ఆరోగ్య నియమాలు పాటిస్తూ డాక్టర్ సలహా మేరకు ప్రభుత్వం అందించే ఉచిత మందులను వినియోగించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. ఆశా కార్యకర్తలకు నిర్దేశించిన గణన సంఖ్య ప్రకారం మధుమేహ రక్తపోటు జాబితాను తయారు చేశారు. ప్రతి మంగళవారం కలకోట గ్రామంలో ప్రతి గురువారము రాయనపేట,నారాయణపురం గ్రామాల్లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి మధుమేహ రక్త పోటు బాధితులకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్య సిబ్బంది ద్వారా మందులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రశాంత్ చేస్తున్న సేవల పట్ల గ్రామంలోని ప్రజలు అభినందిస్తున్నార. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పళ్ళపోతు ప్రసాదరావు రాజ్యలక్ష్మి వివాహ వార్షికోత్సవ వేడుకలు



మధిర రూరల్ నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు మధిర సేవా సమితి అధ్యక్షులు రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం కన్వీనర్ జర్నలిస్టు పల్లబోతు ప్రసాదరావు రాజ్యలక్ష్మి వివాహ వార్షికోత్సవ వేడుకలు గురువారం డాక్టర్ వసంతమ్మ మానసిక వికలాంగుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ముందుగా మానసిక వికలాంగుల మధ్యలో వివాహ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథుల సమక్షంలో పళ్ళబోతు ప్రసాద రావు రాజ్యలక్ష్మి దంపతులకు కట్ చేశారు అనంతరం మానసిక వికలాంగులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా పెళ్లి రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ మానసిక వికలాంగుల సేవా సదనములో వారి మధ్య వివాహ వేడుకలు చేసుకోవడం శుభదినం అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ దాచేపల్లి ముత్యాలు కోశాధికారి దొడ్డ శ్రీనివాసరావు కోమటీటి శ్రీనివాసరావు మిరియాల కాశీ విశ్వేశ్వర రావు యర్రా లక్ష్మణ్ షేక్ జహంగీర్ కోమటి సుధాకర్ షేక్ సైదా వంగవీటి రాజశేఖర్ వెచ్చ వీరభద్రం పాత్రికేయులు పాగి బాలస్వామి వేములు నవీన్,కొంగల విజయ్ పవన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి**





వికారాబాద్ బ్యూరో 24 నవంబర్ ప్రజాపాలన : కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా ధరణి పోర్టల్, రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతుబంధు, పోడుభూముల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ధర్నా కార్యక్రమం చేపట్టారు. వికారాబాద్ తహశీల్దార్ కార్యాలయం ప్రవేశ మార్గానికి అడ్డుగా బ్యానర్ కట్టి కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అధికార పార్టీ నేతలు సొంత ఆస్తులను కూడా పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఓటుకు నోటుతో గాలం వేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న అధికార పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తక్షణమే రైతుల భూ సమస్యలు, రైతు రుణమాఫీ, అర్హులందరికీ పింఛన్లు, రైతుబంధు, పోడుభూముల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వికారాబాద్ మండల రెవెన్యూ అధికారికి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు రత్నారెడ్డి, శివారెడ్డి పెట్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్, జడ్పీటిసి మాజీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, వికారాబాద్ మండల కో ఆప్షన్ మెంబర్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎర్రవల్లి జాఫర్, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ పెండ్యాల అనంతయ్య కాంగ్రెస్ కౌన్సిలర్లు జైదుపల్లి మురళి వేణుగోపాల్ రెడ్డి చాపల శ్రీనివాస్ ముదిరాజ్ నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పై బూర్గంపాడు తాహాశీల్దార్ భగవాన్ రెడ్డి కి వినతిపత్రం అందచేసిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



బూర్గంపాడు (ప్రజా పాలన.): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి,సిఎల్పీ నేత భట్టి విక్రమార్క,డిసిసి అధ్యక్షులు భద్రాచలం సభ్యులు పోదెం వీరయ్య ,పిలుపు మేరకు మండల కేంద్రంలో రైతు సమస్యలపై ర్యాలీ నిర్వహించి అనంతరం తాహాశీల్ధార్ భగవాన్ రెడ్డి కి మండల కాంగ్రెస్ శ్రేణులు కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటి నుండి నేటి వరకు రైతు లు వారి బుణాలు మాఫీ కి నోచుకోవట్లేదు అని, రైతుల బ్యాంక్ ఖాతాలను బ్యాంక్ వారు హోల్డ్ ఉంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ధరణి పోర్టల్ ని తిసుకవచ్చి ధరణి లో అప్లోడ్ అయి ఉన్న భూముల వివరాలు ప్రవేట్ వ్యక్తుల చెతులకు వెళ్తుంది అని,ధరణి పోర్టల్ వలన రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని,రైతు బంధు సరైన టైంకి అందక పోవడం,రైతులకు అందవలసిన ఇన్పుట్ సబ్సిడిలు అందకపోవడం రైతాంగ అంతా కుడా దీనవస్ధలోనికి వెళ్తున్న పరిస్ధితి కన్పిస్తుంది అని , రాహుల్ గాంధీ గారి వరంగల్ డిక్లరేషన్ ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ,రైతాంగం అంటే దేశానికి వెన్నుముక్క గా తాయరుచేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించక పోతే భవిష్యత్ లో టిఆర్ఎస్ పార్టీ భారి మూల్యం చెల్లించుకోక తప్పదు అని,30వ తేదిన నియోజకవర్గ కేంద్రంలో జరిగే నిరసన దీక్షను రైతులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు తాళ్ళూరి చక్రవర్తి, నియోజకవర్గ నాయకులు బట్టా విజయ గాంధీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా వెంకట నారాయణ, ఐ ఎన్ టి యు సి ఉమ్మడి రాష్ట్రాల కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మైమూద్ ఖాన్ ,నియోజకవర్గ మహిళా బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి ,నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కణితి కృష్ణ మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవ రావు, పూలపెల్లి సుధాకర్ రెడ్డి ,టౌన్ అధ్యక్షుడు మందా నాగరాజు, భాగి వెంకట్రావు యారం నాగిరెడ్డి కువారపు వెంకటేష్ పోలుకొండ ప్రభాకర్ మాదిశెట్టి లక్షణరావు ఎస్కె చోటే తాటి వీరంజనేయులు ముత్రం రాంబాబు దునుకు రాము రహీం ఖాన్ తదితరులు పాల్గోన్నారు.

## మహిళలను కించపరిస్తే ఊరుకునేది లేదు

**ఐద్వా మహిళ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు పోతు విజయశంకర్ .**



జన్నారం నవంబర్ 24, ప్రజాపాలన: మహిళలను కించపరిస్తే ఊరుకునేది లేదని పలు రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళలకు పురుషులతో సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని గురువారం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు పోతు విజయశంకర్ (సిపిఎం) కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మాట్లాడుతూ పలు రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు విధులు నిర్వహిస్తున్నారు. చట్టం ప్రకారం పురుషులతో సమానంగా మహిళలకు వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ప్రభుత్వం పురుషులతో సమానంగా వేతనాలు చెల్లించే విధంగా చూడాలని ఆమె కోరారు. అదేవిధంగా వివిధ రకాలైన లబ్ధిదారులు బయోమెట్రిక్ లో వేలిముద్రలు పడని ఆసరా పెన్షన్ దారులకు ప్రత్యామ్నాయ పద్ధతిలో పెన్షన్ డబ్బులు ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ఒంటరి మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల్లో చాలామంది లబ్ధిదారుల వేలిముద్రలు బయోమెట్రిక్ లో పడక సరైన సమయంలో పెన్షన్ ఆసరా పెన్షన్ డబ్బులు రావడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పేద లబ్ధిదారుల వారికి ఆధార్ కార్డు, తదితర విధానాల ఆధారాలు తీసుకొని పెన్షన్ డబ్బులు అందించాలన్నారు.

## ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావుకు నివాళులర్పించిన మద్దెల




మధిర నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి నియోజవర్గం కోఆర్డినేటర్ దళిత విభాగ జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాసరావు నివాళులర్పించినగుత్తి కోయిల దాడిలో అసువులు బాసిన ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాసరావుకి గురువారం రిటైర్డ్ సీఐ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ దళిత విభాగం జిల్లా అధ్యక్షుడు మద్దెల ప్రసాదరావు ఘనంగా నివాళు లర్పించారు. ఫారెస్ట్ అధికారులందరికీ ప్రభుత్వం తక్షణమే తుపాకులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు భూముల సమస్యలనుతక్షణమే పరిష్కరించాలన్నారు.

## డిసెంబర్ 9న చలో ఇంద్రవెల్లి



జన్నారం, నవంబర్ 24, ప్రజాపాలన: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిరసనగా భారీ బహిరంగ సభకు వివిధ ఆదివాసి సంఘాలు తుడుందెబ్బ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న చలో ఇంద్రవెల్లి నిర్వహించే ఆదివాసుల అస్తిత్వ పోరుగర్జన బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను ఆ సంఘ నాయకులు గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. పేసా 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. జీవో ఎంఎస్ 3ను యధావిధిగా కొనసాగించాలన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో ప్రభుత్వం 29 శాఖలలో ఉన్న జీవోలను చట్టం చేసి 29 ప్రభుత్వ శాఖలలో 29 ప్రభుత్వ శాఖలలో ఆదివాసి తెగల యువతి యువకులతోనే నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మర్సుకోల సుశీల భాయ్, జన్నారం తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు రాయసీడం కాళీ, తొడుసం గంగు తుడుం దెబ్బ మండల కోశాధికారి, మండల ఉపాధ్యక్షులు సేద్రశికి రాజు, సాయికిరణ్, ఆదివాసి సేవా మండల అధ్యక్షుడు దుర్వా యశ్వంత్ రావ్, మండల ఆదివాసి లంబాడి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలి



జన్నారం, నవంబర్ 24, ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ జగన్మోహన్రావు వినతి పత్రం అందజేశారు. గురువారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్, మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ధరణి పోస్టర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతు రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు పెరిగిపోతుయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పేదలకు హక్కుపత్రాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పసివుల్లా, పట్టణ అధ్యక్షుడు దుమాల రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడిపెల్లి ఇందయ్య, నాయకులు ఏ దేవయ్య, అమృత రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్, మజ్ను, ప్రవీణ్, బచ్చలి శివ, సునీల్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మందుల కిట్ ను పంపిణీ చేసిన సర్పంచ్ తూము శ్రీనివాసరావు



తల్లాడ, నవంబర్ 24 (ప్రజా పాలన న్యూస్): మండలంలోని నూతనకల్ గ్రామంలో గురువారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య ఆధ్వర్యంలో రోగులకు బీపీ, షుగర్ తదితర పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం పెద్దపుల్లయ్య మాట్లాడుతూ రోగులు క్రమం తప్పకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అన్నపూర్ణ, శిరీష, ఆశా కార్యకర్తవిజయలక్ష్మి, పాల్గొన్నారు.

## రైతుల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి: కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం



పాలేరు నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి నేలకోండపల్లి మండల నేలకోండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్, ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పోడు భూములు,ధాన్యం కొనుగోలు,మరియు ధరణి,రైతుల రుణమాఫీ,రైతు భీమా సంబంధిత అంశాలు వెంటనే.పరిష్కరించాలని నేలకొండపల్లి.తాహశీల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మరియు టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు,పాల్గొని తాసిల్దార్ దారా ప్రసాద్,కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పువ్వాల దుర్గాప్రసాద్, మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కెసిఆర్ రైతులకి ఇచ్చినటువంటి హామీలను రైతు రుణమాఫీ ధరణి పోర్టల్ లో అవకతవకలు తదితర హంశాలను వెంటనే. సరి చేయాలని. ధరణి పోర్టల్ పూర్తిగా రద్దు చేయాలని తక్షణం రైతులకు. రుణమాఫీ చేయాలని.డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,పాలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జెర్రీపోతుల అంజనీ,జిల్లపల్లి నాగేశ్వరరావు,యడవల్లి నాగరాజు,యతాకుల శ్రీనాథ్,కుక్కల నరేష్,మర్తి కోటి,లంజపల్లి వీరబాబు పగడిమర్రి అజయ్,వంగూరి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్యా.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బందయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |

## పదో వార్డులో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్



మధిర నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం గురువారం పదో వార్డ్ లో కొనసాగింది. వార్డు కౌన్సిలర్ మల్లాది వాసు తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితో కలత కమిషనర్ రమాదేవి ఇంటింటికి తిరిగి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారుపారిశుధ్యం పై, తడిచెత్త-పొడిచెత్త, విధి దీపాలు, మంచి నీటి సరఫరా, పన్ను బకాయిలు తదితర అంశాలపై వివరాలు సేకరించారు . అలాగే తడి చెత్త-పొడి చెత్త వేరు చేయుటపై అవగాహన కల్పించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉ ంచుకోవాలనీ ప్రజలకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్ , వార్డు ఆఫీసర్ లు, వార్డ్ ఇంచార్జ్ లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు




మధిర నవంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోతెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్కలిఆదేశం మేరకు మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసూరం శెట్టి కిషోర్, మిరియాల వెంకటరమణ గుప్తాలి వారి ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది.. రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ధరణి పోర్టల్ రద్దు, రైతు భీమా, రైతు రుణమాఫీ, పోడు భూములు, పంటలకు గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోలు ప్రభుత్వమే చేయాలని రైతులు, నాయకులతో కలిసి రైతు సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం తహసీల్దార్ కి మెమొరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లిచావా వేణులి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి సైదల్లిపురం సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి మండల కిసాన్ సెల్ల అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ ఫయాజ్లి గాంధీ పదం అధ్యక్షుడు లిబోడేపూడి గోపిలి బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలివేరు బుచ్చి రామయ్యలి సేవాదళ్ అధ్యక్షుడు లిఆదూరి శీనులి మాజీ సర్పంచులు లికర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబులి కాంగ్రెస్ సీనియర్ నాయకులు లిపారుపల్లి విజయకుమార్, ఐలూరి సత్యనారాయణ రెడ్డిలిఅల్లాడి గోపాలరావు పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ లిబాజీలి పట్టణ మైనార్టీ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్లి బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్రా ఉద్దండయ్యలి పట్టణ నాయకులు డివిజన్ కమిటీ అధ్యక్షులు లిమాగం ప్రసాద్, కోట నాగరాజు, కోట డేవిడ్, మోదుగు బాబు పగిడిపల్లి డేవిడ్ ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రిలి కాంగ్రెస్ నాయకులు లిషేక్ కరీముల్లా, మొహమ్మద్ రహీం, సునీల్ సుంకరలి మొదలగువారు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధాన పైకప్పునిర్మాణనికి 51000 విరాళం అందించిన జెర్కొని రాజు



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం అయప్ప సన్నిధాన నిర్మాణానికి జెర్కొని రాజు 51000 రూపాయలు విరాళం గా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సన్నిధాన గురుస్వామి కంచ కట్ల భాస్కర్ స్వామి బండి మహేష్ కాసోజు విష్ణుచారి మహేష్ వీరేష్ కరుణాకర్ విజయ్ శివ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్కూల్ స్వయం పరిపాలన దినోత్సవం



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 24ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చిత్తాపూర్ గ్రామంలో ఎంపియుపిస్ స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు నాగరాజు ఎస్ఎంసి చైర్మన్ %జుు%.కృష్ణ వైస్ చైర్మన్ జిలమోని సావిత్రి హెచ్ఎం ముంతాజ్ బేగం అంగన్వాడి టీచర్ జ్యోతి టీచర్స్ పాండు. మల్లేష్.శివకుమార్. మహేశ్వరి. విద్యార్థులు పాల్గొన్నారు,

## రుణమాఫి ధరణి పోర్టల్ రద్దు చేయాలి.. రైతు సమస్యలపై కాంగ్రెస్ ఆందోళన...



పాలేరు నవంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధితిరునాయిపాలెంతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండల కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాజా సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫి ధరిని పోర్టల్ రద్దు రైతు సమస్యలపైన నేడు తహసీల్దార్ కార్యాలయం దగ్గర రైతన్న కోసం కాంగ్రెస్ పోరాటం నిరసన కార్యక్రమం నిర్వహించి, స్థానిక తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది

కాంగ్రెస్ పార్టీ డిమాండ్

1) జాబితాలో ఉంచిన ప్రతి గుంటను జాబితా నుంచి తొలగించి గ్రామపంచాయతీ సభలో ఆ గ్రామాల భూమి వివాదాలను వెంటనే పరిష్కారం చేయాలి

2) హయాంలో పేదలకు అసైన్ చేసిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి పట్టాదారులకు ఉండే హక్కును సమానంగా అసైన్డ్ భూములకు కూడా హక్కు కల్పించాలి ఆ విధంగా చట్ట సవరణ చేయాలి

3) ప్రతి ఏటా రెండు పంట కాలాలకు భూములు కవులు చేసుకునే రైతులకు హక్కు కలిగించే విధంగా గ్రామ స్థాయిలో కవులు రైతులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చే అన్ని రాయితీలు వారికి అందే విధంగా వ్యవస్థ తీసుకురావాలి అదేవిధంగా పట్టా భూమి యజమానికి ఏ విధమైన చట్ట పరమైన ఇబ్బందులు రాకుండా చూడాలి

4)2004 లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పాలసినీ అమలు చేయడానికి ప్రతి ఎకరం సర్వే చేసి రైతుల భూమి విస్తీర్ణాన్ని నిర్ధారించి రాష్ట్ర శాసనసభలో వెంటనే భూమి టైటిల్ గ్యారెంటీ చట్టం తేవాలి

5)రైతులకు 100000 రుణమాఫి చేయాలి

6) అటవీ భూములు 2006 లో తెచ్చిన అటవీ భూముల హక్కుల చట్టం ప్రకారం అందరికీ భూమి హక్కు కల్పించాలి .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయెల్ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ జూలకంటి సాగర్ రెడ్డి తిమ్మకపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు పిచ్చయ్య బేరోలు మాజీ సర్పంచ్ రఘురాం రెడ్డి పడమటితండా గ్రామ కాంగ్రెస్ నాయకులు పతన హనుమంతు మల్సూర్ పైనంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్లయ్య పాతర్లపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు తమిర ఉపేందర్ రెడ్డి నేలమర్రి రాములు అచ్చ బాబు ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్ నాగుల్ మీరా అజ్మీర మోహన్ అశోక్ నానక భాస్కర్ వీరన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.....

## గ్రామాభివృద్ధికి దివిస్ సహకారం అభినందనీయం: బాతరాజు సత్యం




చౌటుప్పల్ నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో దివిస్ లాబరేటిస్ లిమిటెడ్ వారి 17,40,432/- అంచనా విలువతో రెండు అదనపు తరగతులు కోసం మొదటి అంతస్తు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పంతాంగి గ్రామ సర్పంచ్ బాతురాజు సత్యం అనంతరం గ్రామ సర్పంచ్ బాతరాజు సత్యం మాట్లాడుతూ దివీస్ వారు పంతంగిలో సిసి రోడ్లు డ్రైనేజీలు అండర్ డ్రైనేజర్ వాటర్ ట్యాంక్ మోడల్ నేచర్ ఫారెస్ట్ అభివృద్ధి చేశారని అన్నారు అలాగే ఎంపీపీ పాఠశాల లో నాలుగు అదనపు తరగతి గదులు నిర్మించారన్నారు సుమారు కోటిన్నర రూపాయలు ఖర్చుపెట్టి గ్రామ అభివృద్ధి కోసం ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు పుస్తకాలు యూనిఫార్మ్ స్కాలర్షిప్లు అందిస్తుందన్నారు దివిసువారికి పంతంగి గ్రామ తరపున కృతజ్ఞతలు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బోయ లింగస్వామి వార్డ్ మెంబర్స్ వేణు లింగస్వామి కల్పనా నాగరాణి విద్య కమిటీ చైర్మన్ భగత్ గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.,

## డిసెంబర్ 3న జరిగే సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి: సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్




ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 23 (ప్రజాపాలన, ప్రతినిది) : జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ లో డిసెంబర్ 3న సిఐటియు జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అల్లూరి లోకేష్ మాట్లాడుతూ ఈ మహాసభలకు జిల్లాలోని వివిధ రంగాల నుండి అన్ని రంగాల సంగటిత, అసంఘటిత రంగ కార్మికులు, ఆశ అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ, హెల్త్ డిపార్ట్మెంట్, గ్రామ సేవకులు, ఐకెపి, ఫీల్డ్ అసిస్టెంట్స్, ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, హమాలీ కార్మికులు, ఆటో ట్రాలీ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు, మిషన్ భగీరథ కార్మికులు, మరియు ఇతర రంగాల కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి సిఐటియు జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో గత అనేక పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక హక్కుల సాధన కోసం, స్థానిక సమస్యల పరిష్కారం కోసం, సిఐటియు చేసిన ఉద్యమాల్లో మీరంతా పాల్గొని విజయవంతం పోవడం జరిగిందని అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు ఉద్యమాలను నిర్మాణం చేయడం కోసం, సిఐటియు ప్రథమ మహాసభలు వేదిక కానున్నాయన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాలకిషన్, కమలాకర్ మేస్త్రి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



చౌటుప్పల్, నవంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సిఫ్ఫార్స్ తో చౌటుప్పల్ కు చెందిన కల్లూరి అనుదీపిక %ూ/శీ% స్వామికి 4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు) విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన నివాసంలో లబ్ధిదారునికి అందజేశారు. లబ్ధిదారుడు సీఎం కేసీఆర్ కి, ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం జడ్పిటిసి భానుమతి వెంకటేష్ గౌడ్, చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్, చౌటుప్పల్ టౌన్ ప్రెసిడెంట్ ముత్యాల ప్రభాకర్ రెడ్డి, కల్లూరు వెంకటేశం, చెరుకు వెంకటేశం పాల్గొన్నారు...

## ఆరుముళ్ల రాజును అభినందించిన డిసిపి



మంచిర్యాల బ్యూరో, నవంబర్ 24, ప్రజాపాలన:జాతీయ సేవరత్న అవార్డ్ గ్రహీత అరుముళ్ల రాజు ను మంచిర్యాల డిసిపి అఖిల్ మహాజన్ శాలువ కప్పి అభినందించారు. ఈ నెల 13, 14 వ న ఢిల్లీ లో జరిగిన సమావేశం లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదగా అరుముళ్ల రాజు జాతీయ సేవరత్న అవార్డ్ తీసుకున్నారు. ఈ క్రమంలో గురువారం జిల్లా కేంద్రంలో డిసిపి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించిన డిసిపి స్వచ్ఛంద సంస్థలు సేవాభావంతో పనిచేయాలని అన్నారు. అరుముళ్ల రాజు అద్వర్యంలో బ్లడ్ డొనేషన్, ఆర్గాన్ డొనేషన్ , పేద విద్యార్థులను ప్రోత్సాహం చేసి వివిధ స్కాలర్షిప్ ల ద్వారా వాళ్ళను చదివించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి అరుముళ్ల రాజు మాట్లాడుతూ నన్ను గుర్తించి అభినందించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రహీమ్ బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీమ్, జేసిఐ సభ్యులు వెంకటేష్, తిరుపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు



తల్లాడ, నవంబర్ 24 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మంచి ధరను పొందాలని సూచించారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. కేంద్రాలకు తెచ్చే ధాన్యాన్ని మట్టి పెల్లలు లేకుండా తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, గంగాదేవిపాడు సొసైటీ వైస్ చైర్మన్ తూము వీరభద్రరావు, మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, సీఈవో సాంబశివ రావు, వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు బానోతూ మోహన్, కోపెల కనకయ్య, నాయకులు శెట్టిపల్లి లక్ష్మణ్ రావు, కల్యానపు కృష్ణయ్య, కల్యాణపు వెంకటయ్య, కేతినేని చలపతి, సొసైటీ డైరెక్టర్లు వెంకటరెడ్డి, మువ్వా రామారావు, లక్ష్మీ దేవి, చెరుకూరి గోపాల్ రావు, ఏఈఓ త్రివేణి, రైతులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన వల్ల విద్యార్థుల ఆలోచనల్లో మెరుగుదల: ఎమ్మెల్యే మంచిరెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి :ఐఏఎస్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో శాస్త్ర పరిశోధనను ప్రోత్సహిస్తున్నామని, సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక, పరిశోధనల వల్ల చిన్ననాటి నుంచే ఆసక్తి పెరుగుతోందన్నారు.కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపిపి కృపేష్ , ఇబ్రహింపట్నం మున్సపల్ కప్పరి స్రవంతి, కౌన్సిలర్లు భర్తాకిరంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ %డ% జూనియర్ కాలేజీలో జోనల్ లెవల్ సైన్స్ ఫెయిర్(2022-2023)ను తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెక్రెటరీ శ్రీ రోనాల్డ్ రాస్ జగన్, మంద సుధాకర్, ప్రధానోపాధ్యాయులు లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో పూజలుచేసిన దగ్గుల శ్రీనివాసరెడ్డి..



తల్లాడ, నవంబర్ 24 (ప్రజాపాలన న్యూస్): ఏన్కూరు మండలంలోని నాచారంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో గురువారం తల్లాడ టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబసభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఉన్నారు.

# మెగాస్టార్ ని ఫాలో అవుతున్న నాగార్జున!



తెలుగు స్టార్స్ గత కొంత కాలంగా మలయాళ రీమేక్ లపై ఆధారపడుతున్నారు. అక్కడ సూపర్ హిట్ అయిన సినిమాలని తెలుగులో రీమేక్ చేస్తూ విజయాల్ని సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయంలో కొంత మంది సక్సెస్ అవుతుంటే మరి కొంత మంది యావరేజ్ హిట్ తో సరిపెట్టుకుంటున్నారు. ఇప్పటికే పవన్ కల్యాణ్ 'భీమ్లానాయక్'ని మలయాళ హిట్ ఫిల్మ్ 'అయ్యప్పనుమ్ కోషియుమ్' ఆధారంగా చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే ఇదే తరహాలో మలయాళ హిట్ ఫిల్మ్ 'లూసీఫర్' ఆధారంగా మెగాస్టార్ చిరంజీవి 'గాడ్ ఫాదర్' మూవీని చేసిన విషయం తెలిసిందే. మలయాళ హిట్ స్థాయిలో కూడా ఈ మూవీ సక్సెస్ ని సొంతం చేసుకోలేకపోయింది. సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో నటించినా ఈ మూవీని కాపాడలేకపోయారు. దీంతో రీమేక్ లకు ఇక కాలం చెల్లినట్టేననే కామెంట్ లు వినిపించాయి. అయితే ఆ వార్తలకు షాకిస్తూ మరో స్టార్ మలయాళ రీమేక్ నే నమ్ముకోవడం గమనార్హం. మెగాస్టార్ చిరంజీవి బాటలోనే మరో సీనియర్ హీరో కింగ్ నాగార్జున కూడా మలయాళ రీమేక్ పై కన్నేయడం విశేషం. ఇటీవల స్ట్రెయిట్ స్టోరీస్ తో నాగ్ చేసిన 'వైల్డ్ డాగ్ ' 'ది ఘోస్ట్' సినిమాలు భారీ అంచనాల మధ్య విడుదలై తీవ్ర నిరాశకు గురి చేశాయి. దీంతో నాగ్ రీమేక్ సినిమా అయితే బెటర్ అని ఓ మలయాళ సినిమాపై కన్నేశాడని తెలిసింది. 'పోరింజు మరిమమ్ జోస్'. జోజు జార్జ్ ప్రధాన పాత్రలో జోషీ రూపొందించిన ఈ మూవీ ఇది. తెలుగులో కృష్ణంరాజుతో 'అంతిమ తీర్పు' వంటి సంచలన చిత్రాన్ని తెరకెక్కించిన జోషీ ఈ మూవీని రూపొందించారు. 2019లో విడుదలైన ఈ సినిమా అక్కడ సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మూవీని చూసిన నాగార్జున ఇంప్రెస్ అయ్యారట. దీన్ని తెలుగులో రీమేక్ చేయాలని ఫిక్సయ్యారని వార్తలు వినిపిస్తున్నాయి. త్రినాథరావు నక్కిన రూపొందించిన పలు సినిమాలకు రైటర్ గా వ్యవహరిస్తూ వస్తున్న ప్రసన్న కుమార్ బెజవాడ ఈ రీమేక్ తో దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఈ రీమేక్ మూవీని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్స్ బ్యానర్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మించనున్నారట. ఇటీవల రామ్ తో 'ది వారియర్' నిర్మించి ప్రస్తుతం నాగచైతన్య తో 'కస్టడీ' మూవీలని అందిస్తున్న శ్రీనివాస చిట్టూరి ఈ రీమేక్ ని నిర్మించనున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారని తెలిసింది.

# 'కాంతార' ఓటీటీలోకి వచ్చేసింది కానీ..!




ఈ మధ్య కాలంలో చిన్న సినిమాగా విడుదలై ఊహకందని విజయాన్ని సొంతం చేసుకున్న మూవీ 'కాంతార'. స్టార్ కాస్టింగ్ తో సంబందం లేకుండా కేవలం మౌత్ టాక్ తో కంటెంట్ కు ప్రేక్షకులు పట్టకట్టిన సినిమా ఇది. ఇందులో నటించి డైరెక్ట్ చేసిన రిషబ్శెట్టి కన్నడ ప్రేక్షకులకు తప్ప తెలుగు తమిళ మలయాళ హిందీ ప్రేక్షకులకు తెలియదు. అసలు పరిచయం లేని నటుడు. కానీ ఈ మూవీతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ గా మారడమే కాకుండా పాన్ ఇండియా డైరెక్టర్ గానూ ప్రశంసల్ని సొంతం చేసుకున్నాడు. ఓ ఊరి ప్రజల్ని వారి నమ్మకాల్ని కాపాడటం కోసం స్వయంగా వారు కొలిచే దేవుడే వారిలో ఒకడిగా వస్తే..మన చుట్టూ పెరిగిపోతున్న చెడుని అంతం చేస్తే ఏంటనే కథతో ఈ మూవీని తెరకెక్కించిన తీరు మనిషి మరిచిపోతున్న మానవ సంబంధాలని దైవత్వాన్ని మళ్లీ గుర్తు చేసి ఈ మూవీ ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకోవడమే కాకుండా సినిమా చివర్లో వచ్చే 15 నిమిషాల సన్నివేశాలు గూస్ బంప్స్ ని తెప్పించి స్పెల్ బౌండ్ అయ్యేలా చేశాయి. దీంతో ఈ సినిమబాకు ప్రేక్షకులు దేశ వ్యాప్తంగా బ్రహ్మరథం పట్టారు... ఇప్పటికీ పడుతున్నారు. కేవలం 15 కోట్లతో రూపొందిన ఈ మూవీ వరల్డ్ వైడ్ గా ఐదు భాషల్లో ఇప్పటి వరకు రూ. 400 కోట్లకు మించి వసూళ్లని రాబట్టిందంటే ఈ మూవీ ప్రేక్షకులని ఎంతగా ప్రభావితం చేసిందో అర్థం చేసుకోవచ్చు. రానున్న రోజుల్లో రూ. 500 కోట్ల మార్కుని కూడా చేరుకునే అవకాశం వుందని ట్రేడ్ వర్గాలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ మూవీని థియేటర్లలో చూడని వారు ఓటీటీలో ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. సినిమాకున్న క్రేజ్ ని దృష్టిలో పెట్టుకుని ఇప్పట్లో ఈ మూవీని ఓటీటీలో రిలీజ్ చేయడం కష్టమనే వార్తలు వినించడం మొదలైంది. అయితే సడన్ గా ఈ మూవీని అమెజాన్ ప్రైమ్ లో విడుదల చేస్తున్నామని ఈ నెల 24 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కాబోతోందంటూ ప్రకటించి షాకిచ్చారు.

# సుడిగాలి సుధీర్ సినిమా కళ్లు తెరిపిస్తోందా?




కరోనా తరువాత ఆడియన్స్ ఆలోచనా విధానం మారింది. అంతే కాకుండా సినిమా టికెట్ రేట్లు కూడా భారీ స్థాయిలో పురగడం సగటు ప్రేక్షకుడికి థియేటర్ లో సినిమా భారంగా మారింది. దీంతో సెలెక్టివ్ గా మాత్రమే సినిమాలు చూస్తున్నారు. థియేటర్ల కు పెద్దగా రావడం లేదు. ఓటీటీల ప్రభావం పెరిగిన తరువాత ఈ సంఖ్య మరింగా తగ్గుతూ వస్తుండటంతో థియేటర్లలో విడుదలయ్యే సినిమాలు పెద్దగా ఆదరణకు నోచు కోవడం లేదు. ఇదే సమయంలో కంటెంట్ వున్న సినిమాలకే ప్రేక్షకులు పట్టం కట్టడం మొదలు పెట్టారు. దీంతో క్రేజీ స్టార్ నటించిన సినిమా కూడా థియేటర్లలో పెద్దగా రాణించడం లేదు. వసూళ్లని రాబట్టడానికి ఆపసోపాలు పడాల్సి వస్తోంది. కంటెంట్ లేకపోతే చిరు సినిమా అయినా ప్రేక్షకులు పట్టించుకోవడం లేదు. ఈ విషయం ఆచార్యతో పాటు గాడ్ ఫాదర్ సినిమాల విషయంలో రుజువైంది కూడా. అయితే రీసెంట్ గా విడుదలైన కాంతార బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. అంతే కాకుండా ఇందులో నటించిన హీరో ఎవరో కూడా తెలియకపోయినా సినిమాలో వున్న కంటెంట్ కి ఫిదా అయిన ప్రేక్షకులు ఈ మూవీకి బ్రహ్మరథం పడుతున్నారు.

# శివ కార్తికేయన్.. అందుకే ఈ స్థాయికి వచ్చాడు..!



కోలీవుడ్ వర్సటైల్ హీరో శివ కార్తికేయన్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. టీవీ రంగం నుంచి సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శివ.. కెరీర్ ప్రారంభంలో క్యారక్టర్ ఆర్టిస్టుగా నటించాడు. ఆ తర్వాత హీరోగా మారి వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. వైవిధ్యమైన చిత్రాలు విలక్షణమైన పాత్రలతో శివ కార్తికేయన్ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. సింగర్ గా పాటలు పాడటమే కాదు.. లిరిసిస్ట్ గా పాటలు రాసి మల్టీ టాలెంటెడ్ అనిపించుకున్నారు. అంతేకాదు శివ కార్తికేయన్ ప్రొడక్షన్స్ బ్యానర్ ను స్థాపించి నిర్మాతగానూ సత్తా చాటుతున్నాడు. ఎలాంటి బ్యాగ్రౌండ్ సినీ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన శివ కార్తికేయన్.. తన స్వయం కృషితో ఈ స్థాయికి ఎదిగాడు. సినిమాల్లోకి రావాలని ఆశపడే ఎందరికో ఆదర్శంగా నిలిచాడు. ఎలాంటి పొజిషన్ లో వున్నా.. తమ మూలాలను మర్చిపోకూడదని భావించే వ్యక్తి అతను. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే సిద్ధాంతాన్ని పాటిస్తుంటాడు శివ కార్తికేయన్. సపోర్టింగ్ రోల్స్ చేస్తున్నప్పుడు అందరితో ఎలా ఉండేవాడో.. ఇప్పుడు హీరోగా రాణిస్తున్నప్పుడు కూడా అలానే ఉండటం ఆయనకే చెల్లింది. ఇండస్ట్రీలో పెద్దల పట్ల గౌరవం.. తన తోటి నటీనటులతో స్నేహ భావంతో మెలిగే విధానం శివ కార్తికేయన్ ను అందరిలో ప్రత్యేకంగా నిలిపాయి. తానొక స్టార్ అనే భావన ఏమాత్రం లేకుండా అందరితో కలిసి పోతుంటాడు. అందుకే చిత్ర పరిశ్రమలో శివ ని ఇష్టపడేవారే తప్ప ద్వేషించేవారు ఉండరు.

# రౌడీ స్టార్ లైనప్ లో మరో ఇద్దరు క్రేజీ డైరెక్టర్స్..?



సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ ఈ ఏడాది 'లైగర్' సినిమాతో భారీ డిజాస్టర్ ను చవిచూశారు. దీంతో వీలైనంత త్వరగా సాలిడ్ హిట్ కొట్టి స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే ప్లాన్ చేసుకున్నట్లు ఏమీ జరగడం లేదు. ' ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవడం.. 'ఖుషి' సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండటంతో యువ హీరో నెక్స్ట్ మూవీ ఎప్పుడొస్తుందనేది తెలియకుండా ఉంది. శివ నిర్వాణ దర్శకత్వంలో చేస్తున్న 'ఖుషి' సినిమా లేట్ అవుతుండటంతో.. విజయ్ దేవరకొండ కొత్త స్క్రిప్ట్స్ వినే పనిలో ఉన్నారు. ఇందులో భాగంగా 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి చెప్పిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా టాక్ వినిపిస్తోంది. రామ్ చరణ్ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయిన తర్వాత... గౌతమ్ ఇటీవల రౌడీ స్టార్ ని కలిసి తన కథతో మెప్పించినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో వీడీ మరో డైరెక్టర్ ని లైన్ లో పెట్టుకున్నట్లు చెబుతున్నారు. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ మరియు విజయ్ దేవరకొండ కాంబినేషనల్ లో ఓ ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయినట్లుగా రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. హరీష్ గత మూడేళ్ళుగా తన నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం హీరోని వెతుక్కుంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో 'భవదీయుడు భగత్ సింగ్' అనే సినిమా అనౌన్స్ చేసారు కానీ.. జనసేన అధినేత ఇతర ప్రాధాన్యతల కారణంగా ఆ చిత్రం ఇప్పటి వరకూ పట్టాలెక్కలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తో సహా పలువురు హీరోల డేట్స్ కోసం ప్రయత్నించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు విజయ్ తో చేయడానికి రెడీ అవుతున్నట్లుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. 'ఖుషి' చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ఈ సినిమా ఉంటుందని అంటున్నారు. హరీష్ శంకర్ మాస్ కమర్షియల్ చిత్రాలకు ప్రసిద్ధి చెందారు. ఇప్పుడు విజయ్ దేవరకొండ తో మంచి కమర్షియల్ కథతో సినిమా చేయాలని అనుకుంటున్నారట. కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న రౌడీ హీరో.. హరీష్ చెప్పిన స్క్రిప్ట్ కు పాజిటివ్ రెస్పాన్స్ ఇచ్చాడని అంటున్నారు. ఇందులో నిజమెంతో తెలియదు కానీ.. హరీష్ – విజయ్ లది క్రేజీ కాంబినేషన్ అవుతుందని భావించవచ్చు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ మరియు హరీష్ శంకర్ సినిమాపై ఆశలు చిగురించినట్లుగా వార్తలు వస్తున్నాయి. పూజ చేసుకోవడానికి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెబుతున్నారు. దీంతో హరీష్ నెక్స్ట్ మూవీ పవన్ తో ఉంటుందా? విజయ్ తో ఉంటుందా? లేదా మరో స్టార్ హీరోతో వెళ్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. 'గద్దలకొండ గణేష్' తర్వాత హరీష్ మరో సినిమా చేయలేదు. వీలైనంత త్వరగా కొత్త ప్రాజెక్ట్ ని సెట్స్ మీదకు తీసుకురావాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# చిరు మూవీ అక్కడ రికార్డులు సృష్టిస్తోంది!

మెగాస్టార్ చిరంజీవి నటించిన పొలిటికల్ యాక్షన్ డ్రామా గాడ్ ఫాదర్. మలయాళంలో మోహన్ లాల్ నటించిన లూసీఫర్ ఆధారంగా తెలుగులో రీమేక్ అయిన ఈ మూవీ అక్టోబర్ 5న దీపావళి సందర్భంగా విడుదలైంది. భారీ బడ్జెట్ తో రూపొందిన ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ కీలక అతిథి పాత్రలో నయనతార సత్యదేవ్ కీలక పాత్రల్లో నటించారు. ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచి పాజిటివ్ టాక్ తో పాటు పాజిటివ్ రివ్యూలని దక్కించుకున్నా ఆ తరువాత ఆ స్థాయిలో ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించలేకపోయింది. థియేట్రికల్ బిజినెస్ పరంగా రూ. 90 కోట్లకు మించి జరిగిన ఈ మూవీ వరల్డ్ వైడ్ గా ఫైనల్ రన్ లో రూ. 120 కోట్ల మేరకు వసూళ్లని రాబట్టిందే కానీ సూపర్ హిట్ అనిపించుకోలేక పోయింది. పైగా ఈ వసూళ్ల వల్ల డిస్ట్రిబ్యూటర్లకు మిగిలింది కూడా ఏమీ లేకపోవడంతో సినిమాని ఫ్లాప్ గా తేల్చారు. సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో నటించినా కూడా ఫలితం నెగెటివ్ గా రావడంతో అంతా అవాక్కయ్యారు. ఇదే సమయంలో కాంతారా రిలీజ్ కావడంతో గాడ్ ఫాదర్ గురించి పట్టించుకున్న వాళ్లే లేకుండా పోయారు. దీంతో మెగా ఫ్యాన్స్ చాలా వరకు అసంతృప్తిని ఫీలయ్యారు. బ్యాక్ టు బ్యాక్ ఆచార్య తరువాత గాడ్ ఫాదర్ కూడా ఇంచు మించి అదే ఫలితాన్ని అందించడంతో మెగా అభిమానుల్లో తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. మలయాళ ఒరిజినల్ మూవీ తెలుగు డబ్బింగ్ వెర్షన్ అప్పటికే యూట్యూబ్ లోకి వచ్చేయడం చాలా మంది చూసేయడంతో గాడ్ ఫాదర్ని చూడటానికి ప్రేక్షకులు పెద్దగా ఆసక్తిని చూపించలేదు. తాజాగా ఈ మూవీని నెట్ ఫ్లిక్స్ లో విడుదల చేశారు. అక్కడ కూడా ఆచార్య తరహా ఫలితమే లభిస్తుందని అంతా భావించారు కానీ అందరి అంచనాల్ని తలకిందులు చేస్తూ గాడ్ ఫాదర్ తెలుగు వెర్షన్ టాప్ 3లో హిందీ వెర్షన్ టాప్ 1 లో ట్రెండ్ అవుతూ ఆశ్చర్యపరుస్తోంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989